




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 196 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 23 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 196 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 23 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# చంద్రబాబే నాకు స్ఫూర్తి

- చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమన్న పవన్
- ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్ష



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని చెప్పారు. కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలని చంద్రబాబు కోరుకుంటారని... చంద్రబాబే తనకు స్ఫూర్తి అని... ఆయన స్ఫూర్తితోనే తాను పని చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమని... ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు పవన్ భూమిపూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పల్లె పండుగ విజయవంతం కావడానికి చంద్రబాబే కారణమని పవన్ కితాబునిచ్చారు. రాయలసీమలో నీటి కష్టాలు ఎక్కువగా ఉండేవని చెప్పారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదని అన్నారు. మే నెలలోపు లక్ష 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని... వర్షాల సమయంలో ఈ కుంటలన్నీ నిండితే ఒక టీఎంసీ నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్టు రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్షించారు.

రాష్ట్రం బాగుండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని... ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు అప్పగించిన శాఖలన్నింటినీ బలోపేతం చేస్తున్నానని చెప్పారు. ఒకేరోజు 13,326 గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామని అన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మంది ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4 వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని... ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగిందని పవన్ వెల్లడించారు. 100 మందికి పైగా జనాభా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామని చెప్పారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీటితో పాటు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.



## ఆర్థిక శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ స్థితిగతులపై చర్చ
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో సమీక్ష
- కేంద్రం నుంచి నిధులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆర్థిక శాఖలో నెలకొన్న పరిస్థితులపై ఆయన చర్చించారు. కేంద్ర ప్రాయో జిత పథకాలు, కేంద్రం నుంచి రావలసిన నిధులపై అధికారులతో సమీక్షించారు. కేంద్రంలోని వివిధ శాఖల నుంచి రావలసిన నిధులు సత్వరం పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని సూచించారు. కేంద్ర పథకాలకు సంబంధించి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించి, నిధులు సకాలంలో విడుదల అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచిం చారు. కేంద్ర పథకాలకు సంబంధించి ఐదు శాఖల నిధులు రా వాల్సి ఉందని అధికారులు తెలియజేశారు. కేంద్రంతో సంప్రదిం పులు

వివరాలు 2లో..

## ఏపీలో కూటమి లేకపోతే జగనే గెలిచేవాడు



**పెన్ పవర్ డెస్క్:**తన ఎర్రవల్లి ఫాంహౌస్ లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. ఏపీ రాజకీయాలపై కీలకమైన కామెంట్స్ చేశా రు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు లేకుండా ఉండి ఉంటే.. జగనే గెలిచేవా డని.. ఆ మూడు పార్టీలు కలవటం వల్లే చంద్రబా బు గెలిచాడంటూ వ్యాఖ్యానించా రు. తెలం గాణలో పొత్తులపై జరుగుతున్న ప్రచా రం.. కార్యకర్తల డౌట్స్ కు క్లారిటీ ఇచ్చా రు కేసీఆర్. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు పొత్తు కుంటాయి అని.. బీజేపీ పార్టీకి బీఆర్ఎస్

వివరాలు 2లో..

## డీలిమిటేషన్ ఇంకా స్టార్ట్ కాలే.. అవన్నీ అపోహలే



**పెన్ పవర్ డెస్క్:** డీలిమిటేషన్‌కు వ్యతిరే కంగా తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావే శంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని.. కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ అపోహలు సృష్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీపై విషం కక్కడమే వారి అజెండా అని దుయ్యబ ట్టారు. కాంగ్రెస్, డీఎంకేపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని.. అందుకే భయంతో బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని అన్నారు. ప్రతిపక్షాలు

వివరాలు 2లో..

## ‘మీ ఫ్యాన్స్ నన్ను ర్యాగింగ్ చేశారు ’

### ఎంపీ బైరెడ్డి శబరి వ్యాఖ్యలకు పవన్ నవ్వులు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిమా నులపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎంబీ బీఎస్ చదివే రోజుల్లో పవన్ ఫ్యాన్స్ తనను ర్యాగింగ్ చేశారని సరదాగా వ్యాఖ్యానించారు. ఆమె మాటలకు వేదికపైనున్న పవన్ సైతం చిరునవ్వులు చిందించారు. పంట కుంటల భూమి పూజ కోసం డిప్యూటీ

వివరాలు 2లో..

## ప్రధాని మోదీకి జగన్ లేఖ

- డీలిమిటేషన్ ప్రక్రియ గురించి మోదీకి జగన్ లేఖ
- జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలన్న జగన్
- దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని విన్నపం



**పెన్ పవర్ డెస్క్:**డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. డీలిమిటేషన్ వల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాలు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కారణంగా పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల

వివరాలు 2లో..

## గుంటూరు జైలు నుండి విడుదలైన పోసాని కృష్ణమురళి

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన కోర్టు
- రెండు వారాలకు ఒకసారి సీఐడీ కార్యాలయంలో సంతకం చేయాలని ఆదేశం
- పోసానికి జైలు బయట స్వాగతం పలికిన అంబటి రాంబాబు



**పెన్ పవర్ డెస్క్:**ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి గుంటూరు జిల్లా కారాగారం నుండి విడుదలయ్యారు. పోసానికి నిన్న కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు వారాలకు ఒకసారి సీఐడీ కార్యాలయంలో సంతకం చేయాలని ఆదేశించింది. జైలు నుంచి బయటకు వచ్చిన పోసానికి వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు

వివరాలు 2లో..

## సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుంది


- జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదన్న స్టాలిన్
- మన సమ్మతి లేకుండానే పార్లమెంట్ లో చట్టాల రూపకల్పన జరుగుతుందని వ్యాఖ్య
- కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం మనం పోరాడాల్సి ఉంటుందన్న స్టాలిన్

**పెన్ పవర్ డెస్క్:**జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రా ష్ట్రాలకు పార్లమెంట్ లో చేసే చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుందని చెప్పారు. డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా చెన్నైలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డీలిమి టేషన్ పై నిర్వహించిన ఈ భేటీ చరిత్రలో

వివరాలు 2లో..



## ఇకపై ప్రతి శనివారం ‘నో బ్యాగ్ డే’



**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇప్పటివరకు నెలలో మూడో శనివారం మాత్రమే ఉన్న ‘నో బ్యాగ్ డే’ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలు చేస్తామన్నారు. ఆ రోజు విద్యార్థులకు క్విజ్‌లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు.

## షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై భిన్న ధృవాలుగా చంద్రబాబు, జగన్

### మందకృష్ణ మాదిగ విమర్శలు


- ఎస్సీ వర్గీకరణపై జగన్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- ఆదిమూలపు సురేష్ తో స్క్రిప్ట్ చదివించారని ఆరోపణ
- చంద్రబాబు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని ప్రశంస
- వైసీపీలో మాదిగలకు ప్రాధాన్యత లేదని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:** షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణ అంశంపై తెలుగు దేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డిల మధ్య స్పష్టమైన వైరుధ్యం

వివరాలు 2లో..



## విశాఖ మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమైన కూటమి నేతలు.. కలెక్టర్‌కు వినతి పత్రం



**పెన్ పవర్ డెస్క్:**విశాఖ (కార్పొరేషన్): విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి సభ్యులు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు కూటమి నేతలు పీలా శ్రీనివాసరావు, వెలగపూడి, గణబాబు, గండి బాబ్జి, మరికొంత మంది నేతలు శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఇటీవలే వైకాపాకు చెందిన ఆరుగురు కార్పొరేటర్లు తెదేపాలో చేరిన విషయం తెలిసిందే. నాలుగేళ్ల పాటు మేయర్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టకూడదన్న చట్టం అమల్లో ఉండటంతో,

వివరాలు 2లో..

## మ్యాచ్ టికెట్ల దందా..

### ఉప్పల్ మెట్రో వద్ద బ్లాక్‌లో అమ్మకం

- నేడు సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్
- నిమిషాల వ్యవధిలో అమ్ముడుపోయిన టికెట్లు
- డిమాండ్ ఎక్కువగా ఉండడంతో బ్లాక్ లో అమ్ముతున్న యువకుడు



**పెన్ పవర్ డెస్క్:**ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో భాగంగా ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్ శనివారం ప్రారంభం కాగా ఆదివారం జరిగే రెండో మ్యాచ్ కోసం ఇరు జట్ల అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించాలని ఆశపడుతున్నారు. ఈ మ్యాచ్ టికెట్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో విక్రయించగా నిమిషాల వ్యవధిలో అమ్ముడయ్యాయి. చాలామంది అభిమానులు టికెట్లు దొరకక నిరాశకు గురయ్యారు. ఈ డిమాండ్ ను సొమ్ముచేసుకునేందుకు టికెట్లు దక్కించుకున్న కొంతమంది కేటుగాళ్లు వాటిని బ్లాక్ లో అమ్ముతున్నారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జల్లెడ పట్టి మరీ ఏరేస్తున్నారు...

ఐదు దశాబ్దాలుగా దేశంలో అతి పెద్ద శాంతిభద్రత సమస్యగా కొనసాగిన మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకుందా? అవుననే అనిపిస్తోంది. 2026 మార్చి నాటికి 'మావోయిస్టు రహిత భారత్'గా దేశాన్ని మారుస్తామని గత ఏడాది కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏ ఉద్దేశంతో ప్రకటించారో తెలియదు కానీ అప్పటినుంచి మావోయిస్టులకు స్థావరంగా ఉన్న బస్తర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోస్టులను ఏరివేస్తున్నారు. గురువారం ఒకే రోజు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాం కేర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను కూడా చనిపోయినట్లు చెబుతున్నారు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మావోస్టుల ఏరివేత ఉధృతమైంది. ఓ నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి 22 నాటికి 344 మంది మావోస్టులు మృతి చెందగా ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే 283 మంది చనిపోవడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది చోటు చేసుకున్న అతిపెద్ద ఘటనల్లో తాజా ఎన్‌కౌంటర్ రెండోది. గత ఫిబ్రవరి 9న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందా రు. ఈ ఏడాది మూడు నెలల్లోనే దాదాపు 90 మంది నక్సల్స్ మృతి చెం దినట్లు అంచనా. వీరిలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారు. 2026 మార్చి చివరినాటికల్లా దేశాన్ని 'మావోయిస్టు రహిత భా రత్'గా మారుస్తామని అమిత్ షా ప్రకటించడం వెనుక పక్కా ప్రణాళిక ఉ న్నట్లు కనిపిస్తోంది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా మావోయిస్టు ఉద్యమం గణనీయంగా బలహీనమయినట్లు అమిత్ షా చెబుతున్నారు. గత ఏడాది కాలంగా బస్తర్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పౌరులు, భద్రతా జవాన్ల మర ణాలు అతి తక్కువగా ఉన్న మాట వాస్తవమే. అదే సమయంలో పెద్ద సం ఖ్యలో మావోయిస్టు కేడర్, నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. అయినా ఇంకా కొందరు మాత్రం లొంగి పోవడానికి ఇష్టపడడం లేదని, వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అమిత్ షా అనేక సందర్భాల్లో హెచ్చరించారు. ఒకప్పుడు భద్రతా దళాలు అడుగు పెట్టడానికి భయపడే బస్తర్ ప్రాం తంలో మావోయిస్టు ఉద్యమం అంతిమ దశకు చేరుకోవడానికి కారణాలేమిటి? ప్రభుత్వం అనుసరిస్తున్న మూడంచెల వ్యూహమే దీనికి ప్రధాన కారణం. మావోయిస్టుల హింసను అదుపు చేయడానికి కౌంటర్ టెర్రరి జం దళాల ఆపరేషన్‌ను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు స్థానిక ప్రజలను మావోయిస్టునుంచి దూరం చేయడానికి ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తు న అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం, లొంగిపోయే మావోయిస్టులకు పునరావాసం కల్పించడం ద్వారా వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకు రావడం ఈ వ్యూహంలోని ప్రధాన అంశాలు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజే పీ ప్రభుత్వం స్థానిక ప్రజల హక్కులు, భూమి హక్కులను కాపాడడంపై ప్రధానంగా దృష్టిపెట్టడం దీనికి మరింత బలం చేకూరుస్తోంది. 2014 నుంచి ఇప్పటివరకు ఓ వైపు 1700 మందికి పైగా మావోయిస్టులు హతం కాగా, మరోవైపు 6,487 మందిని అరెస్టు చేయడం జరిగింది. 11,413 మంది లొంగిపోయారు. అయితే మావోయిస్టులు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్‌కౌంటర్లు జరగడంపై విమర్శ లు వస్తున్నాయి. ఉద్యమం బలహీనమైనందున మావోయిస్టులతో చర్చలకు ఎందుకు ప్రయత్నించడం లేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఇప్పు డు చూపిస్తున్న దూకుడును గమనిస్తే చర్చలకు అవకాశమే లేదని అర్థమవుతుంది. గత పదేళ్లలో మొత్తం 343 మంది మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఇదే భద్రతా బలగాలకు వరంగా మా రింది. నక్సల్స్‌ను టార్గెట్‌గా చేసుకుని ఏరివేస్తున్నారు. ఛత్తీస్ గఢ్‌లోని కాంకేర్, నారాయణ్ పూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీనగుండా, పురుష్కోడు అటవీ ప్రాంతంలో ఉత్తర బస్తర్ మాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారన్న సమాచారంతో బీఎస్ఎఫ్, డీఆర్‌జీ సంయుక్త బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా, డీఆర్‌జీ జవాను ఒకరు వీరమరణం పొందారని ఉన్నతాధికారులు తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలతో పాటు భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు రెండు ప్రాంతాల్లో క్యాంపులను ఏర్పాటు చేసుకొని సమావేశం అయ్యారన్న సమాచారంతో పోలీస్ సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. గురువారం ఉదయం బలగాలకు మావోయిస్టులు ఎదురుపడడంతో ఇరువైపుల నుంచి కాల్పులు కొనసాగాయి. గురువారం మధ్యాహ్నం వరకు కొనసాగిన ఎదురుకాల్పుల్లో ఓ చోట 26 మంది, మరో ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. వెల్లడించారు.

# సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుంది

- మొదటి పేజీ తరువాయి

నిలిచిపో తుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదని చెప్పారు. పార్లమెంట్ లో మన ప్రాతినిధ్యం తగ్గితే... మన అభిప్రాయాలను వ్యక్తపరిచే బలం తగ్గుతుందని అన్నారు. మన సమ్మతి లేకుండానే చట్టాల రూపకల్పన జరుగుతుందని చెప్పారు. మన ప్రమేయం లేకుండానే తీసుకునే నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాడాల్సి ఉంటుందని చెప్పారు. మన విద్యార్థులు అవకాశాలు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం దెబ్బతింటుందని చెప్పారు. మన సాంప్రదాయాలు ప్రమాదంలో పడతాయని స్టాలిన్ అన్నారు. దేశ జనాభాను తగ్గించాలన్న అప్పటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేయడంతో... దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రస్తుతం తగ్గిపోయిందని స్టాలిన్ చెప్పారు. ఇదే సమయంలో ఉత్తరాదిన కొన్ని రాష్ట్రాల జనాభా భారీగా పెరిగిపోయిందని తెలిపారు. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ రాలేదు సరికదా... ఇప్పుడు మనం రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని చెప్పారు.

## షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై భిన్న ధృవాలుగా చంద్రబాబు, జగన్

- మొదటి పేజీ తరువాయి

ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ అంశంపై వైఎస్సార్సీపీ వైఖరిని జగన్ స్వయంగా వెల్లడించాలని, ఇది సామాజిక న్యాయమా లేక దళితుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమా అనేది తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిన్న అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం జరిగిన అనంతరం వైఎస్సార్సీపీ వైఖరిపై స్పష్టత కొరవడిందని మందకృష్ణ విమర్శించారు. ఈ అంశంపై పార్టీ అధినేత జగన్ స్వయంగా మాట్లాడకుండా మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కుమార్ ద్వారా అభిప్రాయం చెప్పించారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇది మాదిగ సామాజిక వర్గాన్ని కించపరిచేలా ఉందని, పార్టీలో మాలల ఆధిపత్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన కలుగుతోందని ఆయన ఆరోపించారు.

చంద్రబాబు నాయుడు 1996 నుంచి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని, ఈ విషయంలో ఆయన ఎప్పుడూ వెనక్కి తగ్గలేదని మందకృష్ణ గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్ కారణమని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల విశ్వరూప మహాసభకు వచ్చి వర్గీకరణకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ప్రధాని నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, వెంకయ్య నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీలో మాదిగలకు ప్రాధాన్యత లేకుండా పోతోందని, మాలల కోసమే పనిచేసే వారికి పెద్దపీట వేస్తున్నారని మందకృష్ణ ఆరోపించారు. కందుకూరులో వర్గీకరణను వ్యతిరేకించే సభలో పాల్గొన్న వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వడం దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. వైసీపీలో ఉన్న మాదిగలు ఎక్కడున్నా వర్గీకరణను కోరుకుంటారని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత సంబరాలు చేసుకుంటుంటే, వైసీపీలోని మాదిగలు మాత్రం స్తబ్దతగా ఉన్నారని ఆయన విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తీర్మానం చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు వర్గీకరణ జరగాలని ప్రధానికి లేఖ రాసిన జగన్, ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నారని ఆయన ప్రశ్నించారు. నిండు సభలో చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి దళితుల మధ్య చిచ్చు పెట్టారని జగన్ ఆరోపించడం ఆయన గత వైఖరికి విరుద్ధమని మందకృష్ణ అన్నారు. సుప్రీంకోర్టులో సీనియర్ లాయర్‌ను పెట్టమని కోరితే జగన్ పట్టించుకోలేదని మందకృష్ణ విమర్శించారు. 1996లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాదిగల ఆత్మగౌరవ సభకు వచ్చి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఈ అంశంపై మరింత లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీలో కూటమి లేకపోతే జగనే గెలిచేవాడు

- మొదటి పేజీ తరువాయి

పార్టీ బీ టీం అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న రాద్ధాంతంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

పొత్తులు అన్ని సమయాల్లో కలిసిరావని.. బెల్లం ఉన్న దగ్గరకే ఈగల వస్తాయంటూ వ్యాఖ్యానించారు కేసీఆర్. గత ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ, ఏపీ జగన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో ఉండి ఓడిపోయాయి. ఈ రెండు పార్టీలు ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాయి. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ, ఏపీలో జగన్ వైసీపీ పార్టీలు సింగిల్ గానే పోటీ చేశాయి.. పొత్తు లేకుండా.. ఈ క్రమంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేయటం ఆసక్తిగా మారాయి.

## ఆ వార్తలు కేవలం ఊహాగానాలు.. లేఖ విడుదల చేసిన జనసేన

**డీలిమిటేషన్ మీటింగ్‌కు జనసేన తరపున ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం**

**ఈ సమావేశంలో జనసేన నుంచి ఎవరు హాజరుకాలేదని పార్టీ స్పష్టీకరణ**

**ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల**




చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన డీలిమిటేషన్ మీటింగ్‌కు ఏపీ నుంచి జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం జరుగుతోంది. కానీ, ఈ సమావేశంలో జనసేన తరపున ఎవరు హాజరుకాలేదు. ఇదే విషయమై జనసేన పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా ఒక లేఖను విడుదల చేసింది. తాము సీఎం స్టాలిన్ నిర్వహించిన డీలిమిటేషన్ మీటింగ్‌కు హాజరైనట్లు వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని ఈ లేఖ ద్వారా స్పష్టం చేసింది. ఈ అఖిలపక్ష సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందిందని, కానీ తాము హాజరు కాలేమని సమాచారం అందించినట్లు పేర్కొంది. వేర్వేరు కూటములుగా ఉన్నందున సమావేశంలో పాల్గొనడం కుదరదని మర్యాదపూర్వకంగా తెలియజేయాలని తమ అధినేత పవన్ కల్యాణ్ సూచన మేరకు వారికి సమాచారం ఇచ్చినట్లు జనసేన పేర్కొంది. ఇక డీలిమిటేషన్ పై వారికి ఒక అభిప్రాయం ఉన్నట్లే, తమకు ఓ విధానం ఉందని, ఈ విషయాన్ని సరైన వేదికపై వెల్లడిస్తామని లేఖలో పేర్కొనడం జరిగింది.

ఇదిలాఉంటే... కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ను తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 2026 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పూనర్విభజనను అంగీకరించడం లేదు. ఇదే విషయమై జాతీయ స్థాయిలో ఉద్యమించేందుకు స్టాలిన్ సిద్ధమవుతున్నారు. ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాల ప్రజా ప్రతినిధుల మద్దతు కూడగడుతున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు చెన్నైలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి హాజరైన విషయం తెలిసిందే.

## అచ్చం 'పరుగు' సినిమాలో చూపించినట్టే... ప్రియుడితో వెళుతున్న కూతురిని ఆపేందుకు తండ్రి ప్రయత్నం!

అల్లు అర్జున్ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో 2008లో వచ్చిన 'పరుగు' చిత్రం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రేమించిన వ్యక్తితో వెళ్లిపోయిన కూతురి కోసం ఓ తండ్రి సాగించిన అన్వేషణ ఈ సినిమాలో చూడొచ్చు. కూతురు కనిపించిన తర్వాత ఇంటికి వచ్చేయయ్మా అని అడిగితే, ఆ కూతురు చెప్పిన సమాధానంతో ఆ తండ్రి దిగ్భ్రాంతికి గురవుతాడు. అది సినిమాలో!

కానీ అచ్చం అలాంటి సీనే రియల్ లైఫ్ లో జరిగింది. తమిళనాడులో జరిగిందీ ఘటన. ప్రేమించిన యువకుడితో వెళ్లిపోతున్న కూతురిని ఆపేందుకు ఆ తండ్రి కాళ్లావేళ్లాపడ్డాడు. అయినా, ఆ అమ్మాయి ప్రియుడితో వెళ్లిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## ఆర్థిక శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

జరిపి, ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులు రాబట్టాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమీక్షకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ సెక్రటరీ రోనాల్డ్ రోస్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి జగన్ లేఖ

- మొదటి పేజీ తరువాయి

భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుందని... అందుకే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలని కోరుతున్నామని లేఖలో జగన్ పేర్కొన్నారు. పార్లమెంట్ లో తీసుకునే నిర్ణయాల్లో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలని జగన్ చెప్పారు. అందుకే దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని కోరారు. ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గకుండా డీలిమిటేషన్ కసరత్తు జరగాలని కేంద్రాన్ని కోరుతున్నానని చెప్పారు. మరోవైపు డీలిమిటేషన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జగన్ ఆదేశాల మేరకు ఈ లేఖ సారాంశాన్ని డీఎంకేకు వైవీ సుబ్బారెడ్డి పంపించారు.

## డీలిమిటేషన్ ఇంకా స్టార్ట్ కాలే.. అవన్నీ అపోహలే

- మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్లు, డీలిమిటేషన్ పేరిట కుట్ర చేస్తున్నాయని.. ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొడుతున్నాయని నిప్పులు చెరిగారు. సౌత్ ఇండియాపై ప్రధాని మోడీకి ప్రత్యేక ప్రేమ ఉందని.. డీలిమిటేషన్ ద్వారా ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రానికి అన్యాయం జరగదని స్పష్టం చేశారు.

డీలిమిటేషన్?కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన శనివారం (మార్చి 22) చెన్నైలో దక్షిణ రాష్ట్రాల అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేరళ సీఎం పినరయి విజయన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పంజాబ్ సీఎం భగంత్ సింగ్ మాన్, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులు హజరయ్యారు. మరో 25 ఏళ్ల వరకు డీలిమిటేషన్ చేయవద్దని ఈ సమావేశంలో తీర్మానించారు. ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే.. కుటుంబ నియంత్రణను స్ట్రిక్ట్?గా అమలు చేసిన సౌత్ ఇండియాకు అన్యాయం జరుగుతోందని అన్ని పార్టీలు ముక్తకంఠంతో చెప్పాయి. అలాగే.. నెక్ట్స్ జేఏసీ మీటింగ్?ను తెలంగాణ రాజధాని హైదరాబాద్?లో నిర్వహించాలని ప్రతిపాదించారు.

## మ్యాచ్ టికెట్ల దందా..

- మొదటి పేజీ తరువాయి

టికెట్ల కోసం ఉప్పల్ స్టేడియానికి వచ్చి వెళుతున్న వారికి అధిక ధరలకు అమ్మజూపుతున్నారు. శనివారం ఉప్పల్ మెట్రో వద్ద భరద్వాజ్ అనే యువకుడు బ్లాక్ లో టికెట్లు అమ్ముతున్నాడని సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. భదద్వాజ్ ను అరెస్ట్ చేసి, అతడి వద్ద ఉన్న నాలుగు టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. భరద్వాజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 'మీ ఫ్యాన్స్ నన్ను ర్యాగింగ్ చేశారు '

- మొదటి పేజీ తరువాయి

సీఎం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ ఎదుట బైరెడ్డి శబరి గతాన్ని గుర్తు చేసుకున్నారు. జన సైనికులు నిజంగా చాలా గట్టివారని పవన్ అన్నారు. వారు తెగించి పని చేసి కూటమికి అఖండ విజయాన్ని అందించారని ఆయన సమాధానం ఇచ్చారు.

## విశాఖ మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమైన కూటమి నేతలు.. కలెక్టర్‌కు వినతి పత్రం

- మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. ఇప్పటివరకు అవిశ్వాసం పెట్టలేదు. మార్చి 18తో నాలుగేళ్ల కాలపరిమితి పూర్తవనున్న నేపథ్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ 'మేయర్' పీఠం దక్కించుకోవడానికి కూటమి నేతలు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

## గుంటూరు జైలు నుండి విడుదలైన పోసాని కృష్ణమురళి

- మొదటి పేజీ తరువాయి

స్వాగతం పలికారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయన కారులో ఇంటికి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో గత నెలలో పోసాని అరెస్టయ్యారు. సీఐడీ కోర్టు పోసానికి నిన్న బెయిల్ మంజూరు చేసినప్పటికీ, షూరిటీ సమర్పణలో జాప్యం కావడంతో విడుదల ప్రక్రియ ఆలస్యమైంది. అన్ని ఫార్మాలిటీలు పూర్తి కావడంతో నేడు సాయంత్రం విడుదలయ్యారు.

# ప్రతి జవాన్ నోట.. స్వామి అనే మాట




## పెన్ పవర్ కథనానికి స్పందించిన ఆలయ అధికారులు

## భక్తుల మనోభావాలను దెబ్బతీస్తే కఠిన చర్యలు

**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 22**

మాలకొండలో జవాన్లు హవా అనే శీర్షిక ఈనెల 16 వ తేదీన పెన్ పవర్ దిన పత్రికలో వెలువడిన సంగతి పాఠకులకు తెలిసిందే . పెన్ పవర్ కథనం పై మాలకొండ దేవస్థాన ఆలయ అధికారులు స్పందించారు. దేవస్థానంలో పనిచేస్తున్న ప్రతి జవాన్ కూడా కొండకు వచ్చే భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా సామి అని పిలవాలని ఆలయ అధికారులు సూచించారు. కొండకు వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గర్భగుడి, క్యూ లైన్ ల దగ్గర ఇంతకు ముందు ఉన్న వారిని తొలగించి ఆ ప్రదేశంలో కొత్త వారిని పెట్టామని ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. దీంతో పెన్ పవర్ దిన పత్రికకు భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెన్ పవర్ వార్తకు స్పందన

## ఎమ్మెల్యే ఫోటో తొలగింపు






**పీసీపల్లి పెన్ పవర్ మార్చి 22**

జాతీయ నాయకుల ఫోటోల పక్కన ఎమ్మెల్యే ఫోటోలా అనే శీర్షిక పెన్ పవర్ దిన పత్రికలో శనివారం వెలువడిన సంగతి పాఠకులకు విదితమే. పెన్ పవర్ వార్తకు ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ, పంచాయతీ కార్యదర్శులు స్పందించారు. వెంగళాయపల్లి పెద ఇర్లపాడు, గ్రామ సచివాలయాల్లో జాతీయ నాయకుల ఫోటోల పక్కన ఉన్న ఎమ్మెల్యే ఫోటోను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ నాయకుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటోల పక్కన ఎవరి పోటోలు పెట్టవద్దని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. దీంతో సచివాలయానికి వచ్చి వెళ్లే ప్రజలు పెన్ పవర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# పెన్ పవర్ ప్రకాశం

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న

# కూటమి ప్రభుత్వం

### ట్రాక్టర్లు, ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి.

**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 22:**

స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో చేవూరు, మోచర్ల మరియు చినలాటిరిఫి పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణ కొరకు నూతన ట్రాక్టర్లు మరియు ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా ట్రాక్టర్లు మరియు ట్రై సైకిళ్లను పంచాయతీలకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణను గాలి వదిలేసిందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రగామిగా, పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీనిలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో







వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో స్వర్ణ, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పొట్టేల మురళి, గద్దగుంట శ్రీనివాసులు, మద్దసాని శ్రీనివాసులు, పోలుగంగు కృష్ణ, మద్దసాని కృష్ణ, గొల్లప్రోలు హరిప్రసాద్, షేక్ బాబు, యానాదయ్య, నూతలపాటి బుల్లయ్య, ఇతర ముఖ్య నాయకులు మరియు ఆయా పంచయితీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ

### – రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 22**





జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను ముఖ్యంగా రైతుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలులోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జల శక్తి కేంద్రాన్ని శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ లతో కలిసి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాల నమూనాలను పరిశీలించారు. అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో నిర్మించనున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ప్రకాశం జిల్లా మొత్తం క్షామపీడిత ప్రాంతమని, జిల్లాలో నీటి సంరక్షణ చాలా అవసరం అని అన్నారు. భావితరాలకు నీటిని అందించాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. ఈరోజు అత్యంత సంపద ఏదైనా ఉందంటే అది నీరేనని మంత్రి అన్నారు. సమస్త జీవకోటికి నీరే ప్రాణాదారమని, భావితరాలకు నీరందించాల్సిన బాధ్యత మనదే అని మంత్రి అన్నారు. ప్రజలకు జీవనాధారమైన నీటి సంపదను సంరక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వాతావరణ సమతుల్యం దెబ్బతినడం, పచ్చదనాన్ని నిర్మూలించడం వంటి కారణాల వలన నేడు మనమంతా నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా కరువు ప్రాంతాల్లో పంటకుంటలు, చెక్ డ్యామ్ లు, ఇంకుడు గుంతల నిర్మాణాలతో పాటు ఇంటి రూఫ్ వాటర్ ని నిల్వ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో వాటర్ గణాంకాల ప్రకారం 12 మండలాల్లో 93 గ్రామాల్లో భూగర్భ జలాలు బాగా అడుగంటినవని, ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుకు నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. డ్వామా అధికారులు నీటి సంరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో జిల్లాలో నీటి సంరక్షణ కార్యక్రమాలను పటిష్టంగా అమలు జరిగినేలా కృషి చేయాలన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ . తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ తో పాటు ఇరిగేషన్, గ్రామీణ మంచి నీటి సరఫరా, భూగర్భ జల శాఖలను సమన్వయం చేస్తూ డ్వామా కార్యాలయం లో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రం నుండి జిల్లాలో నీటి సంబంధిత సమస్యలతో పాటు నీటి సంరక్షణ కు చేపట్టే కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. రాబోవు మూడు, నాలుగు నెలల్లో నీటి సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన్ కల్పించడంతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, భూగర్భ జల శాఖ డిడి విద్యా సాగర్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# దుస్థితిలో నగరపంచాయతీ చైర్మెన్ గ్రామం రోడ్డు...

### చైర్మన్ గ్రామరోడ్ దుస్థితిలో ఉంటే మిగతా రోడ్ల పరిస్థితి ఏంటి ??

### రోడ్డు నిర్మాణంకోసం గ్రామస్తుల నిరీక్షణ !!

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 22**



గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని గిద్దలూరు నుంచి పాములపల్లి కు వెళ్లే మార్గంలో రోడ్డు మార్గం దుస్థితికి చేరి ఆగ్రామ ప్రజలు వాహన చోదకులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణమంటే అరచేతులో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేయాల్సిందే గతకొన్నేళ్ల క్రితం ఈరోడ్డు పై తారు రోడ్డు వేశారు ,కానీ తారు రోడ్డు ప్రస్తుతం మొత్తం కంకర తేలి మోకాటిలోతు గోతులు పడి ఇబ్బందులకు గురౌతున్నారు. రోడ్డు మరమ్మతులకు వచ్చి15 సంవత్సరాలైనది అప్పటినుంచి రోడ్డు నిర్మాణం కోసం ఎన్ని మార్లు అధికారులకు, రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజన శూన్యమైనదని ఆగ్రామ వాసులు వాపోతున్నారు. ఈరోడ్డు సాక్షాత్ నగర పంచాయతీ ఛైర్మెన్ కు చెందిన గ్రామానికి వెళ్ళేది. ఈ రోడ్డే దుస్థితిలో ఉంటే ఇక ఎవరికి చెప్పుకోవాలి అర్థం కావటం లేదని ఆగ్రామస్తులు వాపోతున్నారు. చైర్మెనే రోడ్డుపై క్రింద మీద పడుతూ నిత్యం ప్రయనిస్తుంటారు. కానీ ఈరోడ్డు గురించి పట్టించు కున్న పాపానపోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాములపల్లి గ్రామస్తులందరు పొట్టచేతపట్టుకుని బ్రతుకుతెరువు కోసం గిద్దలూరుకు వెళ్ళాల్సిఉండని గుంతలు ,గోతుల్లో కంకర రోడ్డుపై ప్రయానిచాలంటే నరకం అనుభవిస్తున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికీన అధికారులు, రాజకీయ నాయకులు ఈరోడ్డు ను పరిశీలించి ఇక్కడ తారు రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు ప్రస్తుతం రోడ్డు లేకపోవడం వలన పాములపల్లి నుంచి గిద్దలూరు రావాలంటే తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నామని నగర పంచాయతీకి మా ప్రాంతం నుంచి అన్ని రకాల పన్నులు కూడా చెల్లిస్తున్నామని ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మా ప్రాంతానికి వెళ్లే మార్గంలో సిమెంట్ రోడ్డు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పంట పొలాలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్

**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 22**

రైతులు పంట పొలాలలో సస్యరక్షణ చర్యలు చేపట్టే ముందు పురుగు యొక్క ఆర్థిక సహనస్థాయి ( ఎకనామిక్ థ్రెషోల్డ్ లెవెల్–ఈటిఎల్ ) బట్టి సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగు మందుల వాడకం తగ్గి తదనగుణంగా సాగు ఖర్చు తగ్గడంతో పాటు నికర ఆదాయము పెరిగి పర్యావరణానికి హాని ఉండదని మండల వ్యవసాయ బి. సంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని దర్శిగుంట పేట మరియు రేగులచెలక గ్రామాలలో సాగు చేసినటువంటి మినుము మరియు వరి పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుండి ఈనికి దశ వరకు ఉందని తెలిపారు. వరి పంటలో కాండం తోలుచు పురుగు ను గమనించడం జరిగిందని కాండం తొలిచేటటువంటి తల్లి పురుగు ఆకుల పైన గుడ్ల సముదాయమును పెట్టి పైన పసుపు రంగు ఊసు వల్లే కప్పబడి ఉండును, గుడ్ల నుండి వచ్చినటువంటి పురుగులు కాండం లోనికి ప్రవేశించి గుజ్జును తినడం వలన మువ్వ ఎండిపోయి సులువుగా ఊడి వస్తుంది అలాగే పూత దశలో తెల్ల కంకులు వస్తాయి కాండం దొలిచే పురుగు యొక్క ఆర్థిక సహనస్థాయి ఐదు శాతం చచ్చిన మువ్వలు లేదా ఒక చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా ఒక గుడ్ల సముదాయమును గుర్తించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టవలసిన అని తెలియజేశారు. కాండం తొలిచే పురుగు నివారణగాను కార్ట్ ఆఫ్



హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా ఫ్లూ బండి ఎమైడ్ 0.1 యంఎల్ లేదా క్లోరాంట్రనిలిప్రోలు 0.3 యంఎల్ ఏదో ఒక మందును లీటర్ నీటి కలిపి పిచికారి చేయవలెనని తెలియజేశారు.గ్యాప్– పొలంబడి లో సాగు చేసినటువంటి వరి పంటను పరిశీలించడం జరిగింది గ్యాప్ – పొలంబడి లో భాగంగా కాలిబాటలు తీసినటువంటి రైతు చట్టా రత్తయ్య గారు



మాట్లాడుతూ ఈ కాలి బాటలు తీయడం వలన పురుగుమందులు మరియు ఎరువులు చల్లుకోవడానికి చాలా సులువుగాను, మరియు గాలి వెలుతురు బాగా తగిలి సుడిదోమ అనేది తక్కువగా రావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.చిరంజీవి రెడ్డి, ఎం వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రకటనలు మానుకోవాలి

**- వైకాపా నాయకులకు తెదేపా జిల్లా మైనారిటీ నేత రసూల్ మహమ్మద్ హితవు**



**పొదిలి పెన్ పవర్, మార్చి 21**

ప్రతిపక్షం ప్రతిపక్ష హోదా లేని పార్టీల నాయకులు తప్పుడు ప్రకటనలు ప్రచారాలు మానుకోవాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ హితవు పలికారు. విజయవాడ నుండి హజ్ యాత్రికులకు ఎంబార్కేషన్ పాయింట్ తొలగించడం అనేది అవాస్తవం అన్నారు. 2025 సంవత్సరం లో హజ్ యాత్ర చేయుటకు ఏపీ నుండి 1630 మంది యాత్రికులను హజ్ కమిటీ ఆఫ్ ఇండియా వారు ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో, యాత్రికులు తమ వ్యక్తిగత కోరికపై వివిధ విమానాశ్రయాల ద్వారా ప్రయాణం చేయుటకు ఆన్ లైన్ లో తమ దరఖాస్తు నమోదు చేయుటకు రెండు అప్షన్ లు ఇవ్వడమైనదని తెలిపారు. అప్షన్ ల వారీగా, వివిధ ఎంబార్కేషన్ పాయింట్ నుండి బయలుదేరు యాత్రికుల హైదరాబాదు ఎంబార్కేషన్ పాయింట్– 1096, బెంగళూరు ఎంబార్కేషన్ పాయింట్–45, విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ – 7, ఇతర ఎంబార్కేషన్ పాయింట్ల నుండి – 09 అయితే, పై తెలిపిన 71 మంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ కు బదులుగా హైదరాబాదును రెండవ ప్రాధాన్యత గా ఇది వరకే ఎన్నికొని వున్నారని తెలిపారు. విమానయాన శాఖ ద్వారా కేవలం హజ్ యాత్రికుల కొరకు మాత్రమే ప్రత్యేక విమనాలు కేటాయించడం జరుగుతున్నదని వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యాలు ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం బూరద జల్లాలని అనుకోవడం వైకాపా నాయకుల అవివేకం అని రసూల్ విమర్శించారు.

# రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి !!

## రసాయన ఎరువుల వాడకం వల్ల భూమి కలుషితం అవుతుంది

## మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుంది- మండల వ్యవసాయాధికారి విజయభాస్కరరెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 22**

గిద్దలూరు లోని స్థానిక మండల వ్యవసాయ వ్యవసాయ కార్యాలయం ఆవరణలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) లో భాగంగా ఖరీఫ్–2025 ప్రణాళిక మీద వ్యవసాయ శాఖ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వెలుగు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయంలో రైతులు అధికంగా రసాయనక ఎరువులు , పురుగు మందులు వినియోగిస్తున్నారని తద్వారా ఆహార ధాన్యాలు,కూరగాయలు , భూమి కలుషితమవడం వలన మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మరల్చడానికి కృషి చేస్తున్నదని పేర్కొన్నారు , రసాయనకి ఎరువులు తగ్గించి ప్రకృతి సేద్యం వైపు రావాలని, ప్రకృతి సేద్యం ద్వారా తక్కువ ఖర్చుతో రసాయన రహిత అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. గిద్దలూరు డివిజన్ మాస్టర్ ట్రైనర్ మద్ది రెడ్డి అంతర పంటలు వేయడం వలన కలిగే ఉపయోగాలు, ఏటీఎం పద్ధతిలో కూరగాయలు సాగు చేసే విధానం, పిఎండిఎస్ పద్ధతిలో 365 రోజులు భూమిని కప్పి ఉంచే విధానం, నవధాన్యాల సాగు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. వెలుగు సిసి సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం షెడ్ నెట్లో 50 శాతం సబ్సిడీ మీద అందిస్తున్నామని కావలసిన రైతులు వెలుగు డిపార్ట్మెంట్ లో సంప్రదించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆనంద్, గ్రామ వ్యవసాయ సహాయకులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ , స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## -సబ్ స్టేషన్‌లో మారమ్మతులే కారణం

## -ప్రజలు సహకరించాలి డీఈఈ శేషగిరిరావు

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 22**

నేటి (ఆదివారం)ఉదయం గం. 7:00 ల నుండి ఉదయ. గం. 11:00 ల వరకు గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు తమకు సహకరించాలని డీఈఈ శేషగిరిరావు తెలిపారు. అంబవరం 33 కెవిఏ సంజీవరాయుని పేట 33కెవిఏ మరమ్మతుల కారణంగా అంబవరం, సంజీవరయుని పేట, ఉయ్యాలవాడ, బురుజుపల్లె, ముండ్లపాడు, కృష్ణంశెట్టి పల్లె, కంచిపలల్లె సబ్ స్టేషన్ ల పరిధిలోనీ అన్ని గ్రామాలలో , గిద్దలూరు సేక్షన్ లోని పి. ఆర్ కాలని సబ్ స్టేషన్ క్రింద ఉన్న పి. ఆర్ కాలని, అర్బన్ కాలని , ఏబీఎం పాలెం, కొంగలవీడు రోడ్డు, ఎస్టీ కాలని, నరవ బయనపల్లె, నల్లగట్ల, బ్రాహ్మణ పల్లె కొంగలవీడు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము. ఆ యా గ్రామాల ప్రజలు గమనించి సహకరించగలరని కోరుచున్నామని డీఈఈ కోరారు.



# వీధి లైట్లు ఏర్పాటు



**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 22**

చుండి గ్రామ పంచాయతీలోని చుండి, కాకర్లపాలెం గ్రామాల్లో ప్రధాన రహదారి మరియు గ్రామంలోని అన్ని కాలనీల్లో వీధి లైట్లు మరమ్మతులకు గురికావడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నట్లు పలువురు గ్రామస్తులు సర్పంచ్ ఇరపని సతీష్ దృష్టి కి తీసుకొచ్చారు. ప్రజా సమస్యలు విన్న సర్పంచ్ ఆయా గ్రామాల్లో మరమ్మతులు గురైన వీధి లైట్లను శుక్రవారం , శని వారాల్లో సిబ్బంది చేత మరమ్మత్తులు పూర్తి చేసినట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమ స్యలు ఉంటే తన ద్రుష్టికి తీసుకొని వస్తే సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.

# నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### నీటి వృదాను అరికడదాం
### జీవకోటి మనుగడకు చేయూతనిద్దాం
### చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఆర్సీఇంచార్జి పెన్ పవర్ మార్చి 22**

సకల జీవరాశి మనుగడకు మూలాధారమైన నీటిని సంరక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పులి వెంకటరెడ్డి పార్కు నందు జల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జల వనరులను పెంచడానికి వాననీటి సంరక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. ఉపరితల జలం మన అవసరాలకు సరిపోవడం లేదని, భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వాలు చేపట్టిన చర్యలలో పాల్గొనాలని పేర్కొన్నారు.జల వనరులను సంరక్షించి ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ బాధ్యతగా ఉండాలని ఆయన తెలిపారు. వర్షపు నీటిని వృథా చేయకుండా ఒడిసి పట్టుకోవాలని అన్నారు.ప్రతి పట్టణం లో, గ్రామంలో కొళాయిల వద్ద, నీటి సరఫరా ట్యాంకుల వద్ద నీరు వృథా కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, రిటైర్డ్ టీచర్ వెంకట సుబ్బయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన శ్రీ నారాయణస్వామి దేవస్థానం ఈవో

### అభివృద్ధి పనుల ఎస్టిమేషన్లు- ప్లాన్లు పరిశీలించిన ఎమ్మెల్యే



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 22**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెంలో వేంచేసియున్న ఒక పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులలో భాగంగా నిర్మించనున్న మహాప్రాకారం మరియు నూతన ఆర్చి ఎస్టిమేషన్లు ప్లాన్లలను పరిశీలించుటకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి శ్రీ నారాయణ స్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎస్టిమేషన్లు మరియు ప్లాన్లు పరిశీలించి మహాప్రాకార మండపం నిర్మాణం మరియు జాతీయ రహదారి నుంచి దేవస్థానమునకు వచ్చే దారిలో ఆర్చి నిర్మాణం చేపట్టబోయే పనుల గురించి చర్చించి ఈవో నరసింహ బాబుకు పలు సూచనలు ఇవ్వటమైనది.

# మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

### అనారోగ్యంతో మృతి చెందిన బెడుసుపల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు దమ్ము అల్లూరయ్య



కొమరోలు, పెన్ పవర్ మార్చి 22.

అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు దమ్ము అల్లూరయ్య కుటుంబానికి సూరవారిపల్లి మాజీ సర్పంచ్ బోయిళ్ళ సుమిత్ర ఆర్థిక సహాయం అందించారు. సూరవారిపల్లి పంచాయతీలోని బెడుసుపల్లి గ్రామానికి చెందిన దమ్ము అల్లూరయ్య చాలాకాలంగా పారిశుధ్య కార్మికునిగా పనిచేసేవాడు .అనారోగ్యానికి గురైన అల్లూరయ్య ఇటీవల మృతి చెందాడు. దీనితో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నది .సమాచారం తెలుసుకున్న సూరవారిపల్లి మాజీ సర్పంచ్ బోయిళ్ళ సుమిత్ర, ఆమె భర్త బాలిరెడ్డి శనివారం మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు .దీనితో అల్లూరయ్య భార్య వారికి ధన్యవాదాలు తెలిపింది .ఆ కార్యక్రమంలో మండల పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ అధ్యక్షులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కడప రాజు పల్లెలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ మార్చి 22**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చింతల దోర్నాల సబ్ యూనిట్ పరిధి లోని కడప రాజు పల్లె గ్రామంలో ఈ రోజు కీటక జనిత వ్యాధుల నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్ర్యమంలో మండల ప్రాదమిక పాఠ శాల మరియు ఎస్సీ పాలెం అంగన్వాడీ కేంద్రము నందు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఇంట్లో మరియు పరిసరాల లో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తద్వారా వచ్చు వ్యాధులూ మలేరియా,డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులూ దరిచేరవు అని కూడా చెప్పారు. కూలర్లు, ఫ్రిజ్ లు, పూల కుండీ లు, టైర్లు, కొబ్బరిబోండాల్లా, ప్లాస్టిక్ వ్యర్థాలు లో నీటిని ఎప్పటికప్పుడు పారపోసీ ఆరబెట్టి వాడుకోవాలని కూడా చెప్పారు. లార్వా సర్వే నిర్వహించారు. దోమతెరలు ఉపయోగించాలని కూడా చెప్పారు.ఈ కార్ర్యమంలో దోర్నాల సబ్ యూనిట్ ఆఫీసర్ సి హెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, ఆరోగ్య కార్యకర్త సుబ్బాయమ్మ, ఆశా కార్య కర్త ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, ఆయా, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు పట్టణం, గణేష్ నగర్ లోని సచివాలయాన్ని

# ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

### సమయపాలన పాటించాలి -ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

### ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 22**

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ,ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించవద్దు అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు.. శనివారం ఉదయం గిద్దలూరు పట్టణం, గణేష్ నగర్, 1,2,3,4 వార్డులకు చెందిన సచివాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది మొత్తం హాజరు అయ్యారా లేదా అని వాకబు చేశారు.. ప్రజలు వారి అవసర నిమిత్తం సచివాలయం వచ్చినప్పుడు వారికి తగిన సూచనలు ఇస్తూ వారి దరఖాస్తును సకాలంలో పరిష్కారం చేసి వారికీ అందచేసే విధంగా జవాబుదారీ తనంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి నిస్పక్షపాతం లేకుండా అర్హులకు లబ్ది జరిగే విధంగా కృషి చేయాలన్నారు.. నియోజకవర్గంలో అన్నీ ప్రభుత్వ కార్యాలయాలను, సచివాలయాలను, తప్పనిసరిగా తనిఖీ చేస్తానని, ప్రజల నుంచి తనకు ఎటువంటి పిర్యాధులు అందిన శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా పాలనే లక్ష్యంగా పాలన కొనసాగిస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమీషనర్ ఐ. శ్రీనివాసులు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, లోక్కు రమేష్, దేమా శ్రీరాములు, నాయకులు తదితరులు పాల్గో న్నారు..

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

### సమగ్ర శిక్ష ఎస్ పి డి శ్రీనివాసరావు ప్రకటన



**కొమరోలు పెన్ పవర్ మార్చి 22**

రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ప్రవేశం కోసం ప్రవేశ పరీక్ష వ్రాసేందుకు విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ సమగ్ర శిక్ష ఎస్ పి డి శ్రీనివాసరావు ప్రకటించారని కొమరోలు మండలం రాజుపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం రోజ్ సులోచన తెలిపారు. కేజీబీవీలలో 2025- 26 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తరగతుల్లో ప్రవేశం కోసం ప్రభుత్వం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నదని ఎస్ పి డి శ్రీనివాసరావు తెలిపారని ఆమె చెప్పారు. అలాగే 7, 8,9,10 తరగతులతోపాటు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని శ్రీనివాస రావు ప్రకటించారు. కావున ఆసక్తి, అర్హత ఉన్న బాలికలు ఈనెల 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఎస్ పి డి శ్రీనివాసరావు కోరినట్లుగా రాజుపాలెం కేజీబీవీ ప్రిన్సిపాల్ తెలిపారు.

## 24న తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ధర్నా

### జయప్రదం చేయాలని సీపీఎం పిలుపు



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 22**

స్థానిక సమస్యల పరిష్కారానికై ఈ నెల 24వ తేదీన స్థానిక రెవిన్యూ మరియు మండల పరిషత్ కార్యాలయాల వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, సిపిఎం శాఖ కార్యదర్శి కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున శనివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 8 నుండి 17 వరకు సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు గుడ్లూరు లో జరిగాయన్నారు. ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, తాగునీటి సమస్య, స్మశాన సమస్యలు, భూ సేకరణలో జరిగిన అవకతవకలపై, అర్జీల రూపంలో అధికారులకు, వినతి పత్రాలు ఇస్తామని సిపిఎం ఏరియా కార్యదర్శి తెలిపారు. ప్రధానంగా గుడ్లూరు గ్రామంలో గంధర్వ గిరిజన కాలనీకి స్మశానం, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం చేయాలన్నారు. వాటితో పాటు ఆధార్ సెంటర్ గుడ్లూరులో ఏర్పాటు చేయాలని, మిట్టపాలెం ఏనుగుల దొరువు బావిని శుభ్రం చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని, ఎమ్మెస్సార్ కాలనీ గిరిజనులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, వీధి దీపాలు వెలిగించాలని, ఇతర డిమాండ్లతో ఈ ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండలంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు.

## పదవతరగతి పరీక్షలు కట్టుదిట్టంగా జరుగుతున్నాయి

### పేపర్ లీక్ కాలేదు వదంతులు నమ్మవద్దు.జిల్లా కిరణ్ కుమార్ విధ్యాశాధికారి



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 22**

యర్రగొండపాలెంలో జరుగుతున్న పదవతరగతి పరీక్షల్లో ఇంగ్లీషు పేపర్ లీక్ అనే వదంతులు నమ్మవద్దని,పరీక్షలు కట్టుదిట్టంగా జరుగుతున్నాయని జిల్లావిధ్యాశాఖాధికారి అత్తోట కిరణ్ కుమార్ తెలిపారు.శనివారం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవతరగతి పరీక్షల పేపర్ సోషల్ మీడియాలో రాలేదని,ఓ పత్రికలో వచ్చిన కధనం సరైనది కాదని,ప్రశ్నాపత్రం బయటికి వస్తే దానిమీదా బార్ కోడ్ ,సెంటర్ నెంబర్లు ఉంటాయన్నారు.ఏదో స్లిప్ చూపించి కాపీలు జరుగుతున్నాయని ప్రచారం చేయడం సరికాదని అన్నారు.శాఖపరంగా విచారణ జరుపుతున్నామని ,తప్పిదాలు జరిగితే ఎవరైన చర్యలు తప్పవని అన్నారు.నిత్యం యంఈఓ,పరీక్షసెంటర్ల చీఫ్ లతొ ఎబెక్స్ మీటింగ్ ,సెట్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామని పరిక్షల నిర్వహణపై దిశనిర్దేశం చేస్తున్నామన్నారు. జిల్లాలో ఆరు సమస్యాత్మక పరిక్షకేంద్రాలున్నాయని సిసి కెమోరాలను ఏర్పాటుచేసామన్నారు.జిల్లాలోని 183 కేంద్రాలలో 618 పాఠశాలలకు చెందిన 29,602 మంది విధ్యార్దులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 15 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పరీక్షకేంద్రాలను తనిఖీలు చేస్తున్నారని, విధ్యాశాఖకు ఎవరు అపవాదు తెచ్చే ప్రయత్నం చేసిన శాఖపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటి డిఈఓ శామ్యూల్ జాన్ ,యంఈఓలు పి,ఆంజనేయులు,మల్లునాయక్ ,తదితరులు పాల్గోన్నారు.

## రామాయపట్నం పోర్టుకు భూమి ఇచ్చిన

# రైతులందరికీ న్యాయం చేస్తాం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.

### ఆన్లైన్ సమస్యలను నివృత్తి చేసి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ.







**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 22:**

మండలంలోని చేవూరు గ్రామ సచివాలయంలో రామాయపట్నం పోర్టు పరిధి భూములకు సంబంధించి శనివారం ఉదయం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మరియు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పాల్గొని రైతులతో చర్చించి, వారి నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. రామాయపట్నం పోర్టుకు భూములు ఇచ్చిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తామని, ఆన్లైన్లో సమస్యలు నివృత్తి చేసి నిజమైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందేలా చూస్తామని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగి విధంగా చూస్తామని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. ఆన్లైన్లో రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే, నిర్లక్ష్యం వహిం చకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరిం చాలని అక్కడ ఉన్న అధికారులను ఎమ్మెల్యే ఇంటూరి సూచించారు. అనంతరం పలువురు సమస్య ఉన్న రైతులు సబ్ కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు తన అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ సిబ్బంది, పలువురు ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భైరవకోనను సందర్శించిన నేతాజీ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 22**

చంద్రశేఖరపురం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్యాటక శైవ క్షేత్రం భైరవకోనలో శనివారం విద్యార్థుల సందడి నెలకొంది. నెల్లూరులోని శ్రీ నేతాజీ (ఎంఎస్ఆర్) పైలెట్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా శనివారం భైరవకొన ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి జలపాతం వద్ద కేరింతలు కొడుతూ స్నానాలు చేశారు. అనంతరం త్రిముఖ దుర్గాదేవి, భర్గులేశ్వర, నగరేశ్వర, కాలభైరవ ఆలయాలలో పూజలు చేశారు. ఈ సందర్భంగా భైరవకోన విశిష్టత, ఆలయ ప్రాశస్త్యం గురించి ఆలయ పూజారులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం తమ విద్యాసంస్థల అధినేత నేతాజీ సుబ్బారెడ్డి విద్యాభ్యాసం చేసిన అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం గురించి ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానంను సందర్శించి పూజలు చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఆర్. కె. వలి, గూడంశెట్టి రవికుమార్






**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 22**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్టు శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారముతో ఈ నెల 23న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండలంలోని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిఎస్పురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కె వలి, మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం కనిగిరి అమరావతి గ్రౌండ్ నందు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రముఖ కంటి వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలను గుర్తించి కంటి ఆపరేషన్ అవసరమైన వారిని శంకర్ కంటి వైద్యశాల నందు కంటి ఆపరేషన్లు చికిత్స చేయిస్తారని కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులు కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కెజిబివి పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ



**త్రిపురాంతకం, పెన్ పవర్ మార్చి 22**

త్రిపురాంతకం మండలంలోని కెజిబివి పాఠశాలలో 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి వసుమతి తెలిపారు.ఈ నెల 22 వ తేదీ వ నుండి ఏప్రిల్ 11 తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం కూడా బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి. ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు హెచ్ టిపిఎస్://ఏపీకేజిబివి. ఏపీసీఎఫ్ ఎస్ ఎస్.ఇన్/ సైట్ ద్వారా పొందగలన్నారు.ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని, లేక సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చునన్నారు.

# వరలక్ష్మమ్మ కు మాజీ ఎమ్మెల్యే అన్నా పరామర్శ



**పొదిలి పెన్ పవర్, మార్చి 22**

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పొదిలి టౌన్ వైస్సార్సీపీ సీనియర్ మహిళ నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ ను గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు పరామర్శించారు. శనివారం వరలక్ష్మమ్మ ఇంటికి వెళ్లిన అన్నా రాంబాబు ఆమె యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకుని పూర్వంలా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారని భరోసా ఇచ్చారు. అన్నా తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంభానికి న్యాయం చేయాలంటు దర్నా

**పోలీసుస్టేషన్ ఎదుట రోడ్డుపై దర్నా నిలిచిపోయిన వాహనాలు**

**పోలీసు స్టేషన్ ఎదుట ఉద్రిక్తత , న్యాయం చేయాలంటు నిరసన**





**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 22**

యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి బంధువులు ముట్టడించడంతో, ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. పట్టణంలోని పెట్రోల్ బంకు సమీపంలో బుధవారం రోజున ఆటో బైక్ ఢీకొన్న ఘటనలో, తీవ్రంగా గాయపడి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు చంటి అనే యువకుడు నిన్న రాత్రి మృతి చెందాడు.ఇతను కొలుకుల గ్రామంలో షిఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడని బంధువులు చెప్తున్నారు.మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ను బంధువులు ముట్టడించారు.మృతి చెందిన యువకుడి కుటుంబానికి నష్టపరిహారం అంధించాలని బంధువులు డిమాండ్ చేసారు.చర్చలు విఫలం కావడంతో మృతుని బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.పరిస్థితి చేయిదాటకుండా యర్రగొండపాలెం,పుల్లలచేరువు పెద్దారవీడు ఎస్సై లు,స్థానిక పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసులు అదుపు చేసారు.దీంతో కొంత సమయం రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో ఇరు వైపుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చివరకు పోలీసులు నచ్చచెప్పడంతో మృతుని బంధువులు ధర్నా విరమించారు.

# మాలకొండ ఆదాయం రూ 7,03,980



**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 22**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 7,03,980 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. 1,786 మంది భక్తులు స్వామివారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు. అన్నదాన విరాళాల ద్వారా 1,59,349 రూపాయలు, విరాళాలు 1,05,116 ఆదాయం వచ్చింది. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దేశ భద్రత పరిరక్షణలో సిఐఎస్ఎఫ్ పాత్ర అభినందనీయం

## జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్










**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 22**

దేశ శాంతి భద్రతలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ప్రముఖ పాత్ర పోషిస్తుందని, సురక్షిత తీరం, తీర ప్రాంత పరిరక్షణకు ప్రజలను మమేకం చేసేందుకే లక్ష్యంగా చేపట్టిన సైకిల్ ర్యాలీ అభినందనీయమని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సముద్ర తీర సైకిల్ ర్యాలీని ఎస్పీ , సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు రాకుండా, మాదక ద్రవ్యాల రవాణా సాగకుండా చూడటంలో తీర ప్రాంత ప్రజలు కీలకంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సీఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ శనివారం ఉదయం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుంది. జవాన్లకు పోలీసులు, ఎన్ సి సి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ వారు చూపుతున్న దేశభక్తి, అంకితభావం ప్రశంసనీయమన్నారు. ఎస్పీ మాట్లాడుతూ సిఐఎస్ఎఫ్ దేశం నలుమూలల అంతర్గత పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, దేశంలో అత్యున్నత ప్రమాణాలతో భద్రతను అందిస్తున్న పారా మిలటరీ దళం సిఐఎస్ఎఫ్ అని, సముద్ర తీర ప్రాంత ప్రజలలో దేశభద్రత, సమైక్యతను పెంపొందించి దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజలను సిఐఎస్ఎఫ్ సిబ్బందితో మమేకం చేస్తూ ర్యాలీ చేపట్టడం గొప్ప విషయమన్నారు. దారి పొడవునా తీరంలో ఉన్న ప్రజలకు భద్రతపై అవగాహన కల్పిస్తూ మార్చి 7 న కొలకత్తా సమీప బక్కలి, వెస్ట్ బెంగాల్ నుంచి ఈ ర్యాలీ మొదలైందని మార్చి 31న కన్యాకుమారి చేరుకుంటుందన్నారు. సముద్రతీరాన్ని రక్షించడం సిఐఎస్ఎఫ్ ఒకరిదే బాధ్యత కాదని, ప్రజలందరి బాధ్యత కూడా ఉందన్నారు. ప్రజలను భాగస్వామ్యులుగా చేయాలనే ఉద్దేశంతో సిఐఎస్ఎఫ్ బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్, ఎ యస్. పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇనస్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఒంగోలు టౌన్ సీఐలు నాగరాజు, అజయ్ కుమార్, శ్రీనివాసులు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు

## జటిడిపి నియోజకవర్గ ఇన్ చార్జి ఎరిక్షన్ బాబు



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి22**

తెలుగుదేశం పార్టి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని,వారికి తగిన న్యాయం చేస్తానని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరిఎరిక్షన్ బాబు అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కుటుంబ సాధికార సారధులు పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారధి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారధి కృషి చేస్తారని ఎరిక్షన్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని , ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని, కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటానని ఎరిక్షన్ బాబు కేడర్ కు ధైర్యం అందించారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే లక్ష్యమని ఎరిక్షన్ బాబు అన్నారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల పార్టీ అధ్యక్షులు , గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ ను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు



**కనిగిరి ఆర్సీఇంచార్జి పెన్ పవర్ మార్చి 22**

కనిగిరి లోని ఎస్సీ హాస్టల్ ను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు . నియోజకవర్గంలోని ఎస్సీ విద్యార్థులు చదువుకోటానికి ఉన్న ఒకే ఒక్క ఎస్సీ హాస్టల్ ను వేరే ప్రాంతానికి తరలించాలని ప్రభుత్వం, అధికారులు ఆలోచిస్తున్నారని ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కనిగిరిలో ఎస్సీ హాస్టల్ నిర్వహించబడుతుందని ఉన్నపలంగా హాస్టల్ వేరొక ప్రాంతానికి తరలిస్తే నియోజకవర్గం లోని ఎస్సీ విద్యార్థులు వారి ఉన్నత చదువులు చదువుకునే అవకాశాన్ని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఎస్సీ హాస్టల్ ను కనిగిరిలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటియుసి నాయకులు ఖాసింపీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పట్టణ కన్వీనర్ గూడూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు



**కనిగిరి ఆర్సీఇంచార్జి పెన్ పవర్ మార్చి 22**

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిట్టుకోవద్దని ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించి ప్రజా సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారనికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి అర్జీదారుని సమస్యకు పరిష్కారం చూపాలని , ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులు ప్రజల పట్ల సేవాదృకృధంతో పని చేయాలన్నారు. ప్రజా సమస్యలపై వినతి పత్రాలు మరియు ఫిర్యాదులు స్వీకరించి అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పోర్టు ఉద్యోగాలలో స్థానిక యువతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి- సీపీఎం డిమాండ్

## ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత





**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 22:**

రామాయపట్నం పోర్టు ఉద్యోగాలలో స్థానిక యువతకు త్వరితగతిన పోస్టులు ఇవ్వడంతో పాటు, అధిక ప్రాధాన్యం కల్పించాలని సీపీఎం కోరింది. మండలంలోని చేవూరు గ్రామంలో పోర్టుపరిధి భూసేకరణ సమస్యలపై గ్రామసభ, సర్పంచి శెట్టిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం జరిగినది. ఈ గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, తహశీల్దార్ స్వర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో చేవూరు గ్రామ ప్రజలు వినతి పత్రం ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ కు అందజేశారు. భూసేకరణలో వాస్తవమైన లబ్ధిదారులను గుర్తించి, వారికి న్యాయం జరిగే పద్ధతుల్లో అధికారులు చర్యలు ఉండాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఉన్నత చదువులు చదివి పోర్టు వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశగా ఎదురు చూస్తున్న యువతీ యువకులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని సిపిఎం వినతి పత్రంలో పేర్కొంది. అసైన్మెంట్ భూములకు నష్టపరిహారం తగ్గించటం సరైనపద్ధతి కాదని, పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. 25వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్లో ఒకపక్క ఎవ్వరూ నిరాశ్రయులు కారు అని పేర్కొంటూ, హైస్కూలు, దళిత కాలనీ, స్మశాన ప్రాంతాలను భూ సేకరణ చేస్తామని నోటిఫికేషన్ ఇవ్వడం సరైనది కాదని, వెంటనే నోటిఫికేషన్ రద్దు చేయాలని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. వాస్తవ లబ్ధిదారులను గుర్తించడం కోసం ఐదుగురితో కమిటీ వేయడాన్ని సిపిఎం హర్షిస్తుందన్నారు. సబ్ కలెక్టర్ శ్రీ పూజకు బర్త్ సర్టిఫికెట్ లు, ఆధార్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్న గిరిజనులకు న్యాయం చేయాలని, దీనికోసం గుడ్లూరులో ప్రత్యేక ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి వాళ్ళని ఆదుకోవాలని సిపిఎం వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, స్థానిక సిపిఎం నేతలు నూతలపాటి వెంకటేశ్వర్లు, చేవూరి రాజగోపాల్, గుడ్లూరు సిపిఎం నేత కొట్టే వెంకయ్య, సాయి పబ్లిక్ హై స్కూల్ అధినేత బాసం వెంకటేశ్వర్లు, డానియల్, ఆలూరి రామకృష్ణ, కరుణాకరన్, మధు తదితరులు ఉన్నారు.

# అధిక పనిభారం తగ్గించండి

## – పొదిలి పంచాయతీ సెక్రటరీల ఆవేదన



**పొదిలి పెన్ పవర్,మార్చి 22**

ఒకవైపు గ్రామ పంచాయతీల పరిపాలన మరోవైపు గ్రామ సచివాలయాల పరిపాలన తో పనిభారం తో అతలాకుతలం అవుతున్నామని, శారీరక శ్రమ తోపాటు మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం బారిన పడుతున్నామని పొదిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శోభన్ బాబుకు మండలంలోని గ్రామ పంచాయతీల సెక్రటరీలు తమ ఆవేదన వెలిబుచ్చారు. ఈ మేరకు శనివారం పొదిలి మండల 16 పంచాయతీల సెక్రటరీలు ఎండిఓ కు వినతిపత్రం సమర్పించారు.

# ఫారంపాండ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన అధికారులు, నాయకులు.

## ఫారం ఫాండ్ లను సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే ఇంటూరి









**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 22:**

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా కందుకూరు నియోజకవర్గంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గుడ్లూరు పంచాయతీలో ఫారంపాండ్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు అధికారులు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. తొలుత ఫారంఫాండ్ శంకుస్థాపనకు వేదపండితులు సతీష్ పూజ చేసి, ఎమ్మెల్యేను ఆశీర్వదించగా, ఎమ్మెల్యే ఇంటూరి గడ్డపారతో త్రవ్వి, చెలకపారతో మట్టిని తీసివేసి ఫారంఫాండ్ శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉపయోగపడే అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. దానిలో భాగంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఫారంపాండ్ లు మంజూరు కాబడి ఉన్నవని, రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, ఎమ్మెల్యే సూచించారు. ఫారం ఫాండ్ వలన రైతు పొలంలో భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబురావు, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో స్వర్ణ, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవులు, కాపులూరి మాల్యాద్రి, నరసింహారావు, సూర్యనారాయణ, మద్దసాని కృష్ణ, చెన్నారెడ్డి మహేష్, మేకల మాల్యాద్రి, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ సిబ్బంది మరియు డేగా సన్నీ కుమార్, పోకూరి రాఘవేంద్ర ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పండుగ కు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ఆహ్వానం

### ఆహ్వాన పత్రికను అందజేసిన అంబవరం ఆలయ కమిటీ నిర్వాహకులు






**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 22**

చంద్రశేఖరపురం మండలం అంబవరం గ్రామంలో శ్రీ సీతారామస్వామి వారి 16 వ వార్షిక కళ్యాణ మహోత్సవము మరియు పోలేరమ్మ తల్లి ప్రధమ వార్షిక మహోత్సవమునకు రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ఆలయ కమిటీ నిర్వాహకులు ఆహ్వానించారు ఎమ్మెల్యేను శనివారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామ స్వామి పండుగ ఏప్రిల్ 5 నుండి ఏప్రిల్ 8 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలాగే శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి ప్రధమ వార్షిక మహోత్సవ కార్యక్రమములను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు ఒంగోలు కమిషనర్ శ్రీకారం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 22**

ఒంగోలు నగరంలోని 37 వ డివిజన్ నందు గల ఎన్టీఆర్ పార్క్ లో శనివారం వాకింగ్ ట్రాక్ తోపాటు గా ఇతర అభివృద్ధి పనులను ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ పార్క్ లో వాకింగ్ ట్రాక్, ఇతర అభివృద్ధి పనులను సుమారు 27 లక్ష రూపాయలతో చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, ఎంఈ చంద్రయ్య, డి.ఈ. అనిల్, ఇంచార్జ్ ఏఈ నాగార్జున, వర్క్ కాంట్రాక్టర్, సచివాలయ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. 12,13 డివిజన్ లలో కమిషనర్ పర్యటన 12,13 డివిజన్ పరిధిలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ శానిటరీ సిబ్బంది తో కలిసి కమిషనర్ పర్యటించారు. పర్యటనలో భాగంగా, ఆయా డివిజన్లో చేపట్టిన, చేయవలసిన అభివృద్ధిపనుల గురించి నగరపాలక సంస్థ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్ లలో కాలువలను శుభ్రపరచవలసిందిగా శానిటరీ ఇన్స్పెక్టర్ కి ఆదేశించారు. కొత్తపట్నం బస్టాండ్ వైపు గల ప్రధాన కాలువ పాడైపోయిన కారణముగా కొత్తకాలువ నిర్మాణానికి అంచనాలు తయారుచేసి తొందరగా టెండర్లు పిలవవలసిందిగా ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. 12 వ డివిజన్ లో గల కమ్యూనిటీ హాల్ ను పరిశీలించి దానిని అభివృద్ధి చేసేవిధంగా ప్రణాళికలు రూపొందించాలని ఎంఈ కి సూచించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట 12వ, 13 వ డివిజన్ల కార్పొరేటర్లు , టీడీపీ నగర అధ్యక్షులు కొఠారు నాగేశ్వరరావు, ఎంఈ చంద్రయ్య, డి.ఈ పద్మజ, ఏఈ రాజశేఖర్, 5 వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్, డివిజన్ టీడీపీ అధ్యక్షులు, నాయకులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు .

## బస్సు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

### పరామర్శించిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 22**

బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శనివారం స్థానికరిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించారు. వివరాల్లోకి వెళితే కృష్ణాజిల్లా, మచిలీపట్నంకు చెందిన విద్యార్థులు 45 మంది బాలురు, 43 బాలికలు, 11 మంది ఉపాధ్యాయులు సైన్స్ ఫెయిర్ నిమిత్తం 19 వ తేది మచిలీపట్నం నుండి మూడు బస్సులలో బయలుదేరారు. 20 వ తేదీన చెన్నై లో లెదర్ టెక్నాలజీ కాలేజీ, 21 న తిరుపతిలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జూ పార్క్ పలు ప్రదేశాలను సందర్శించి, సైన్స్ ఫెయిర్ ముగించుకుని తిరుగు ప్రయాణంలో 21 న రాత్రి సుమారు 10 గంటలకు 3 బస్సులలో బయలుదేరిన విద్యార్థులు నాగులుప్పలపాడు ఉప్పుగుండూరు మధ్య ఆగిన ఉన్న లారీని ఢీ కొన్నగా బస్సులో ప్రయాణిస్తున్న 12 మంది విద్యార్థులకు స్వల్ప రక్త గాయాలు అయ్యాయి. విద్యార్థులను 108 లో చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతున్న 12 మంది విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎస్పీ స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, ప్రమాదం జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉండాలని, వారికి ధైర్యం నింపి, వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆసుపత్రిలోని డాక్టర్ల తో మాట్లాడి మెరుగైన ట్రీట్మెంట్ అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడిన ఎస్పీ, వారి తల్లిదండ్రుల వివరాలను తెలుసుకొని, వారి ఫోన్ నెంబర్లకు ఎస్పీ తన ఫోన్ ద్వారా కాల్ చేసి మాట్లాడి, వీడియో కాల్ ద్వారా వారి పిల్లలతో మాట్లాడించారు. జరిగిన సంఘటన గురించి తెలియజేసి స్వల్ప గాయాలు తగిలాయని తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపరిచారు. జిల్లా ఎస్పీ తల్లిదండ్రులతో కూడా మాట్లాడి స్వల్ప గాయాలు తగిలాయని ఆందోళన చెందవద్దన్నారు. మరొక బస్సులో విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానానికి పంపిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు ఫ్రూట్స్ అవసరాల నిమిత్తం ఉపాధ్యాయునికి నగదు కూడా అందజేశారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

### క్రికెట్ బెట్టింగ్ ల జోలికెళ్ళి జీవితాలు నాశనం చేసుకోకండి.

### సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్.

**పామూరు, పెన్ పవర్, మార్చి22**




శనివారం నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల బెట్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచామని సర్కిల్ ఇన్స్పెక్టర్. ఎం. భీమా నాయక్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్. ఆదేశాలతో కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనల మేరకు ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. పామూరు సర్కిల్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారలను పసిగట్టేందుకు ప్రత్యేక నిఘ ఉంచమని సీఐ భీమ నాయక్ అన్నారు. అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారని తెలిపారు. బెట్టింగ్ లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తాను తమ ఎస్ఐలు కూడా నిరంతరం కేఫ్, టీ పాయింట్లు హోటల్స్ , లాడ్జిలలో కూడా క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారికోసం పరిశీలిస్తామని ఆయన తెలిపారు. తమ పిల్లల ప్రవర్తనపై తమ ఆర్థిక లావాదేవీలపై పెద్దలు గమనించాలని సిఐ. ఎం. భీమ నాయక్ తల్లిదండ్రులను సూచించారు.

## నీరు సమస్త జీవరాశికి మూలం..

### నీటిని సంరక్షించడం మనందరి బాధ్యత

### నీటిని పొదుపుగా వాడాలి





**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు పెన్ పవర్ మార్చి 22

ప్రతీ నీటి బొట్టు చాలా విలువైనదని, నీటిని వృధా చేయడం మన భవిష్యత్తును కోల్పోవడమేనని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. "ప్రపంచ జల దినోత్సవం" సందర్భంగా గిద్దలూరు మండలం, తిమ్మాపురం గ్రామంలో పలు ఇంకుడు గుంతలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ నీరు లేదంటే సమస్త జీవరాశుల మనుగడ లేదని, ప్రతి నీటి బొట్టును దాచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు నీటిని ఆదా చేసే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని, నీటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, పంచాయతీరాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఎండీవో రమణారెడ్డి,ఎన్ ఆర్ ఈజిస్ ఆర్ డబ్ల్యూస్ సిబ్బంది తెలుగుదేశం సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీలోని ఇందిరా భవన్ లో ఆల్ ఇండియా అసంఘటిత కార్మిక ఉద్యోగుల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కైపు వెంకటకృష్ణారెడ్డి

**దర్శి మార్చి 22 పెన్ పవర్**

డిల్లీ లో ని ఇందిరా భవన్ లో అల్ ఇండియా అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అలాగే దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి, ఈ సమావేశంలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అలాగే రైతులు గిట్టుబాటు ధర లేక వాళ్ళు ఇబ్బందులను అలాగే బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ మీద వాళ్ళ వైఖరి గురించి అలాగే ప్రభుత్వంలోని కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల జీతాల గురించి నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం సంవత్సరా జాబ్ క్యాలెండర్ అలాగే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని అబద్ధం చెప్పిన కూటమి ప్రభుత్వం అలాగే దొనకొండలో ఇండస్ట్రియల్ కారిడార్ పెడతామని పెట్టకపోవడం గురించి బిజెపి చేస్తున్న మతాల మధ్య గొడవలు మహిళల మీద ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అఘాయిత్యాల గురించి ఈరోజు కార్యవర్గం సమావేశంలో చెప్పడం జరిగింది.






## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం- ప్రిన్సిపాల్ స్వాతి



**కందుకూరు పెన్ పవర్, మార్చి 22:**
కేజీబీవీ కందుకూరు జూనియర్ కళాశాల లో 6 వ తరగతి కి , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం కి అడ్మిషన్స్ జరుగుతున్నాయి అని ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు. 6 వ తరగతిలో 40 సీట్లు , ఇంటర్ మీడియేట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ 40 సీట్లు ద్వితీయ సంవత్సరం 12 సీట్లు ఖాళీ వున్నవి. చేరదలసిన వాళ్ళు ఆన్లైన్ లో అప్లై చేసుకోగలరని కోరారు. కాలేజీ దగ్గరకు వచ్చి సంప్రదించగలరు. మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఎవయినా సందేహాలు ఉన్నా 9666092091 నంబర్ కు కాల్ చేయగలరు అని స్వాతి కోరారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన సురేష్ రెడ్డి






**కందుకూరు పెన్ పవర్, మార్చి 22**
పట్టణ ప్రజలకు చిరపరిచితులు, ప్రజావసరాలకు ముందుండి తన వంతు సహాయం అందించే కందుకూరు సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా తన తండ్రి సన్నారెడ్డి రామి రెడ్డి పేరు మీద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ వేసవి కాలంలో ప్రజల దాహార్తి ని తీర్చేందుకు నిరంతరం మంచి నీరు అందించే చలివేంద్రాన్ని స్థానిక సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ ముందు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, స్థానికులు హాజరయ్యారు.

## ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్‌లో వెజిటబుల్ హాత్ డే

**కందుకూరు పెన్ పవర్, మార్చి 22:**
స్థానిక కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు లో గల బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులు కూరగాయల ప్రదర్శనను చక్కగా నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థి కూరగాయలను ప్రదర్శించి వాటి యొక్క పోషక విలువలు, అవి తీసుకోవడం వల్ల మానవాళి కి కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు కూరగాయల వినియోగాన్ని చక్కగా తెలియపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.





# ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీల విజేత మహేష్‌కు పారితోషికం అందజేత

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మార్చి 22:**
పశ్చిమ ప్రకాశం లో మారుమూల ప్రాంతమైన కనిగిరి నియోజక వర్గం పరిధి లోని సి.ఎస్.పురంలో ఉన్న బెల్లంకొండ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎన్ మహేష్ ఇటీవల పంజాబ్ లో జరిగిన ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో అఖిల భారత స్థాయిలో రెండో స్థానంలో నిలిచి వెండి పతకాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.ఆ కళాశాలలో చదువుతున్న ఎన్.మహేష్ ఒంగోలు లోని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ నేపథ్యంలో మట్టిలో మాణిక్యం లాగా మెరిసి జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి లోనే కాదు, ఏకంగా దేశ స్థాయిలోనే 73 కిలోల విభాగంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రన్నర్స్ గా నిలిచి వెండి పతకాన్ని కైవసం చేసుకున్న మహేష్ కు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరులు రూ. 20,000 పారితోషికాన్ని శనివారం ఉదయం చెక్కు రూపంలో అందజేశారు. అదే సమయంలో తన క్రీడా సంపత్తి ద్వారా తమ కళాశాలకు దేశ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని వచ్చిన మహేష్ కు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసరావు రూ.10,000 పారితోషికాన్ని అందజేశారు. మహేష్ ప్రస్తుతం సి.ఎస్.పురం లోని బెల్లంకొండ డిగ్రీ కళాశాలలో బి.ఏ మొదటి సంవత్సరం చదువుచున్నాడు. ఈ సందర్భంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏర్పాటై రెండేళ్లు మాత్రమే అయినప్పటికీ, క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని ఏ.కే.యూ గుర్తింపు పొందిన కళాశాలల నుంచి యాజమాన్యాలు, వ్యాయామ అధ్యాపకుల సహకారంతో మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులు వెలుగులోకి రావడం హర్షించదగిన విషయమని అన్నారు.ఇలాంటి క్రీడాకారులకు తమ యూనివర్శిటీ నుంచి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన సి.ఎస్.పురం నందు చదువుతున్న మహేష్ జాతీయ స్థాయిలో రెండో బహుమతిని పొందడం గర్వించదగిన విషయం అన్నారు. సదరు విజేత మహేష్ కు యూనివర్శిటీ ద్వారా పారితోషికం అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బహుమతి గ్రహీత మహేష్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్, బెల్లంకొండ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసరావు తదితరుల సంపూర్ణ సహకారంతో అఖిల భారత యూనివర్సిటీల స్థాయిలో ఆడేందుకు అవకాశం తనకు దక్కిందని అన్నారు.జాతీయ స్థాయిలో వెండి పతకాన్ని కైవసం చేసుకోవడం తోబాటు యూనివర్శిటీ వి,సి, రిజిస్ట్రార్, బెల్లంకొండ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చేతుల మీదుగా పారితోషికం అందుకున్న మహేష్ ను ఏ.కే.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్, సహాయ ఆచార్యుడు అడపాల వెంకటేశ్వర్లు, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ క్రీడాకారుల సెలక్షన్ కమిటీ సభ్యులు గంటా. సాయి సురేష్, బెల్లంకొండ డిగ్రీ కళాశాల చైర్మన్ బెల్లంకొండ విజయ లక్ష్మి, పొదిలి లోని వీరిశెట్టి విద్యా సంస్థల నిర్వాహకుడు కృష్ణం రాజు తోబాటు ఏ.కే.యూ బోధన, బోధనేతర సిబ్బంది మహేష్ ను హృదయ పూర్వకంగా అభినందించారు.






# ఉపాధి అవకాశాలపై అవగాహన





**కందుకూరు పెన్ పవర్, మార్చి22**
ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో దూరదర్శన్ లో అడిషనల్ డైరెక్టర్ జనరల్ గా పనిచేసే రిటైర్ అయిన డాక్టర్ రేవూరి అనంత పద్మనాభ రావు ఉపాధి అవకాశాలను అందుకోవాలనుకున్న విద్యార్థిని విద్యార్థులు ఏ విధంగా తయారవ్వాలని సూచనలు సలహాలు అందజేశారు. ఏ గ్రంథాలు అధ్యయనం చేయాలి, కేంద్ర రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ని ఏ విధంగా రాయాలని అవగాహన కల్పించారు. గతంలో ఇదే కళాశాలలో 8 సంవత్సరాలు అధ్యాపకులుగా పనిచేసిన వారు ఈ కళాశాలకు విచ్చేసి ఈ కళాశాల అధ్యాపకులకు, విద్యార్థిని విద్యార్థులకు ఎంతో విలువైన ఉపన్యాసం ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణుడు ఆర్ జనార్ధన్ మాట్లాడుతూ నూతన సాంకేతికత అయినటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, దాంతో తమ జ్ఞానాన్ని మరియు నైపుణ్యాల్ని ఏ విధంగా పెంపొందించుకోవాలని వివరించారు. ప్రపంచంలో జరుగుతున్న నూతన పరిశోధనలను విద్యార్థిని విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్, ఇటువంటి గొప్ప వ్యక్తులు తమ కళాశాలకి రావడం ఎంతో గర్వకారణం అని, వీరి స్ఫూర్తిని అందుకొని కళాశాల విద్యార్థుల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తమ బంగారు భవిష్యత్తు కి బాటలు వేసుకోవాలని తెలియజేశారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేవూరి అనంతపద్మనాభరావు రచించిన గ్రంథాలని కళాశాల గ్రంథాలయానికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థుల కార్యదర్శి జేసుదాసు , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, అధ్యాపకులు డాక్టర్ కే సుజాత, డాక్టర్ ఎన్వి శ్రీహరి తదితరులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకాశంలో డా. పద్మనాభ రావు మార్గదర్శకత్వం



**కందుకూరు పెన్ పవర్, మార్చి 22:**
ఢిల్లీ దూరదర్శన్‌లో అదనపు డైరెక్టర్ జనరల్‌గా సేవలందించిన డా. ఆర్.ఏ. పద్మనాభ రావు శనివారం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీని సందర్శించి, రెండవ సంవత్సరం బీ.టెక్ విద్యార్థులకు సివిల్స్ పై అవగాహన కల్పించారు. ఈ ఆధునిక సాంకేతిక యుగంలో, ఇంజినీరింగ్ విద్యార్థులు సివిల్స్ పరీక్షలకు సిద్ధమైతే, సమాజానికి అత్యంత విలువైన పాలకులుగా మారవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత పరిపాలనా వ్యవస్థలో సాంకేతిక విద్యార్థుల పాత్రను వివరించారు. సమస్యలను విశ్లేషించే సామర్థ్యం, విస్తృత దృక్పథం, తత్వశాస్త్రీయ ఆలోచన విధానం వంటి లక్షణాలు సాంకేతిక విద్యార్థులకు సహజంగా లభిస్తాయని, ఇవే సివిల్స్‌లో విజయం సాధించేందుకు సహాయపడతాయని ఆయన వివరించారు. జదేశం నిర్మాణంలో బాగాస్వాములు ఇంజనీరింగ్ విద్యార్థులుజ: ఇప్పటి విద్యార్థులు ఎక్కువగా కార్పొరేట్ రంగంలో అవకాశాలను వెతుకుతుంటారని, కానీ దేశ నిర్మాణంలో భాగస్వాములుగా మారాలనుకునే విద్యార్థులు సివిల్స్‌లో చేరితే,భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప అవకాశాన్ని పొందుతారని అన్నారు. ఈ రంగాల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులు సివిల్ సర్వీసెస్‌లో చేరితే, పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ, ఇంతటి అనుభవజ్ఞుడైన వ్యక్తితో విద్యార్థులు మమేకమయ్యే అవకాశం పొందడం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరం. సివిల్స్‌కు సాంకేతిక విద్యార్థులు సిద్ధమవ్వాలని పద్మనాభ రావు తెలియజేసిన సూచనలు వారికి పెద్ద ప్రేరణగా ఉంటాయి అని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ రామయ్య మాట్లాడుతూ, డా. పద్మనాభ రావు వంటి గొప్ప వ్యక్తిత్వంతో విద్యార్థులకు నేరుగా మాట్లాడే అవకాశం రావడం వారికి ప్రేరణ కలిగిస్తుంది. సివిల్స్‌ను లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఆయన మార్గదర్శకత్వం అమూల్యమైనది. భవిష్యత్తులో, సివిల్స్‌కు ఆసక్తి ఉన్న కొంతమంది విద్యార్థులను పద్మనాభ రావు మద్దతు లభిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ మీరా షరీఫ్, అత్త%ళి%టి మధు పాల్గొన్నారు.

## పామూరులో రెండు ఇండ్లల్లో దొంగతనం





**పామూరు, పెన్ పవర్, మార్చి 22.**
పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ ఐదవ లైను లోని బచ్చల కోటేశ్వరరావు, ఇంటిలో పట్ట పగలు దొంగలు దోపిడీకి పాల్పడడం జరిగింది. రెండు లక్షల నగదు రెండు సవర్లు బంగారం దొంగిలించినట్లు యజమాని తెలిపారు. మితికాల గురుస్వామి (ఎక్స్ సర్పంచ్ దోభగుంట్ల) ఇంటిలో కూడా దొంగతనం జరిగినట్లు గురుస్వామి తెలిపారు. సుమారు మొత్తం ఎనిమిది సవర్లు బంగారం, కొంత వెండి, కొంత నగదు దొంగిలించినట్లు తెలిపారు. పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ ఆదేశాలతో సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు తన సిబ్బందితో కలిసి దొంగతనానికి గురైన ఇండ్లను పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు వారు తెలిపారు. అనంతరం క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు చోరీకి గురైన ఇండ్లను పరిశీలించారు.

## మారిన వాతావరణం కురిసిన చిరుజల్లులు

**కొమరోలు పెన్ పవర్ మార్చి 22**
వాతావరణంలో వచ్చిన మార్పు ఫలితంగా శనివారం సాయంత్రం కొమరోలు మండలంలో చిరుజల్లు కురిసాయి .గత రెండు మాసాలుగా కాస్తున్న తీవ్రమైన ఎండలకు ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. ఉదయం 7 గంటల నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. సాయంత్రం ఐదు గంటల వరకు కూడా ఎండ వేడిమి తగ్గటం లేదు. దీనితో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు .ఇక వడగాడుపులు కూడా వీస్తున్నందువల్ల ప్రజలు ఉక్కపోత భరించలేక అల్లాడిపోతున్నారు. అయితే శనివారం ఉదయం నుంచి వాతావరణంల కొంత మార్పు కనిపించింది .ఆకాశం మేఘాలతో నిండి ఉంటూ ప్రజలకు వర్షం పై ఆశలు కల్పిస్తూ వచ్చింది. దాని ఫలితంగా శనివారం సాయంత్రం నుంచి మండలంలోని పలు గ్రామాలలో చిరుజల్లు కురిసాయి. అయితే చిరుజల్లు ప్రభావంతో ఎండ వేడిమి ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువ ఇబ్బందులు కలిగిస్తుందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు .కాగా శనివారం రాత్రి లేదా, ఆదివారం భారీ వర్షం కురిస్తే కొంతవరకు ఉష్ణోగ్రత తగ్గగలరని ప్రజలు ఆశిస్తున్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఘనంగా వేగేశన రాకేష్ వర్మ జన్మదిన వేడుకలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, బాపట్ల మార్చి22:**
కర్లపాలెం మండలం టిడిపి అధ్యక్షులు భూపతి రావు, టిడిపి కర్లపాలెం గ్రామపార్టీ అధ్యక్షులు షేక్ బాజీ ఆధ్వర్యంలో కూటమి నాయకుల,కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన కేకు ను రాకేష్ వర్మ కట్ చేశారు. ఈ సందర్భంగా బర్త్డే బాయ్ రాకేష్ వర్మ మాట్లాడుతూ కర్లపాలెం మండలంలోని నాయకులందరూ పెద్ద ఎత్తున పుట్టినరోజు వేడుకను ఘనంగా చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. తనకు శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, బాపట్ల పార్లమెంటరీ అధ్యక్షులు నక్కల వెంకటస్వామి, నల్లమోతురుపాలెం నాయకులు శ్రీను, చింతాయపాలెం సర్పంచ్ శ్రీనివాస్ , కర్లపాలెం ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసు, మాజీ ఎంపిటిసి ప్రకాష్ తిరుపతి నర్రవారిపాలెం సర్పంచ్ నక్కల శేషాద్రి శ్రీకృష్ణ బాలాజీ సురేంద్ర జనసేన నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## అగ్నిప్రమాద బాధితులకు లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సహాయం




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,మార్చి 22:**
మచిలీపట్నం బైపాస్ రోడ్డు సమీపంలో మార్చి ఆరో తారీఖున జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన మూడు కుటుంబాలకు శనివారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ చేయూత అందించారు.. మార్చి ఆరో తారీకు మధ్యాహ్నం రెండు గంటలకు బైపాస్ రోడ్డు పక్కన గల పేరిశెట్టి రామనాయుడు ఖాజా వెంకటేష్, చెగ్రీపోతూ సింహాచలం ఇళ్ళు పూర్తిగా అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. మూడు కుటుంబాలు కట్టుబట్టలతో బయటపడ్డారు. సింహాచలం కుమార్తె మార్క్ లిస్ట్ కూడా కాలిపోయాయి.. కాగా లంశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు 20 వేల రూపాయలు ఖరీదు చేసే బట్టలు, నిత్యవసర వస్తువులు, వంట సామాగ్రిని మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన మూడు పేద కుటుంబాలకు ప్రభుత్వ పరంగా పక్కా ఇల్లు నిర్మించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్కు బాలాజీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, న్యాయవాది కమ్మిలి విజయకుమార్ కొమిరిపాలెం శ్రీనివాస్ శీను తదితరులు పాల్గొన్నారు

## మోపిదేవి మండలం,పెదప్రోలు కాసానగరం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.

**చల్లపల్లి, పెన్ పవర్,మార్చి 22:**



కసానగరం వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న బైక్ ఢీ కొట్టింది.రోడ్డు దాటుతున్న మోపిదేవి మండలం కే కొత్తపాలెం గ్రామంకు చెందిన కొక్కిలిగడ్డ ఏసోబును బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు.స్థానికులు అందించిన సమాచారం మేరకు 108 వాహనంలో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.



# రైతులు, నిరుద్యోగ యువతకు విరివిగా రుణాలు మంజూరు చేయాలి

### ఎంపీ వల్లభనేని బాలశౌరి -ఎంపీ అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్ ఇతర ప్రజాప్రతినిధులు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 22:**
రైతులు, నిరుద్యోగ యువతకు విరివిగా రుణాలు అందించి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి బ్యాంకు అధికారులను కోరారు.శనివారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక, పెడన, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా తదితర ప్రజాప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగంపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లతో సమీక్షించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దివ్యాంగుల సంక్షేమం, గ్రామీణ నీటిపారుదల విభాగం, గృహ నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, రహదారులు భవనాలు, జాతీయ రహదారులు, పరిశ్రమలు, భూ రికార్డులు సర్వే, విద్యుత్, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్, సమగ్ర శిక్ష, చేనేత, మత్స్య, మున్సిపాలిటీలు, నైపుణ్య అభివృద్ధి తదితర శాఖలకు చెందిన కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగం, వాటి అమలులోని సమస్యలపై ఎంపి చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆయా శాఖల జిల్లా అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. పథకాల అమలులోని సమస్యలను గుర్తించి వాటిని జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి నివేదించడానికి అవకాశం ఉందన్నారు. మత్స్యకారుల కోసం వలలు, ఐస్ బాక్సులు, మోటార్ సైకిళ్లు, తదితర అవసరాల కోసం ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించాలని, మిగిలిన శాఖలు సైతం వారి పరిధిలోని పథకాల అమలులో అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో డొంక రోడ్లను నిర్మించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిర్మాణంలో నిలిచిపోయిన పాఠశాలల భవనాలను తక్షణమే పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు.మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాలలోని తీర ప్రాంత గ్రామాలలో తాగునీటి సమస్య అధికంగా ఉందన్నారు. రాబోయే వేసవి నిమిత్తం రూ.2 కోట్ల వరకు



నిధులను మంజూరు చేస్తామని, ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని అందించాలన్నారు. నిత్యం అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి నాణ్యతను పరిశీలించాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి పెంచిందని, ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంతమంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇప్పించారని ఎంపీ వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. కౌలు రైతులకు సైతం రుణాలు సరిగా మంజూరు చేయడం లేదని తన దృష్టికి వచ్చిందని, దీనిలో సమస్య ఏంటని వ్యవసాయ అధికారులను అడగగా, భూయజమాని ఇదివరకే పంట రుణం తీసుకోవడం వల్ల కౌలుకు తీసుకున్న అదే భూమిపై రెండోసారి రుణాన్ని మంజూరు చేయడానికి బ్యాంకులు నిరాకరిస్తున్నాయని తెలిపారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ ఈ సమస్యకు పరిష్కారంగా ఏం చేయవచ్చో సలహాలు, సూచనలు ఇవ్వాలని, దీనికోసం ఆయా శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

అదేవిధంగా దేశంలోని బ్యాంకులన్నీ దాదాపు అధిక లాభాల్లోనే ఉన్నాయని, కానీ వ్యాపార నిమిత్తం బ్యాంకులు ఎక్కువగా పట్టణ ప్రాంతాలలో ఉన్న వారికి మాత్రమే రుణాలను మంజూరు చేయడంలో ప్రాధాన్యతనిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాలలోని రైతులు, నిరుద్యోగ యువతను విస్మరిస్తున్నాయని ఎంపీ పేర్కొన్నారు. మంచి వివరణాత్మక ప్రాజెక్టు నివేదికతో (డిపిఆర్) ముందుకు వచ్చే యువతకు రుణ మంజూరులో అవకాశాలను కల్పించాలన్నారు. త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం మొదటి దశ పూర్తికానున్నదని, ఈ నేపథ్యంలో పోర్టు ఆధార పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే యువతకు రుణాలను అందించాలన్నారు. అదేవిధంగా రైతులు, మత్స్యకారులను సహృదయంతో



పరిశీలనలోకి తీసుకుని రుణాలను మంజూరు చేయాలని సూచించారు.

జిల్లాలో త్వరలో రుణమేళాను నిర్వహించనున్నామని, ముద్ర, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్ల రుణాలను అందించేలా ప్రణాళికలు రూపొందించామని, ఇందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు.

కృత్తివెన్ను మండలంలోని చినగొల్లపాలెం గ్రామంలో ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రాలలోని ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరికరాలను గుర్తించి నివేదిక సమర్పించాలని, అందుబాటులోని నిధుల నుంచి వాటిని సమకూరుస్తామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని బరింకల గ్రామం వద్ద సముద్రపు పోటు నీరు పొలాల్లోకి చేరి చౌడు భూములుగా మారుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు నాబార్డు బ్యాంకు వద్ద ఉన్న క్లైమేట్ చేంజ్ నిధులను వినియోగించుకునేందుకు అవకాశం ఉందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే నిధులను సక్రమంగా సద్వినియోగం చేసేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జల జీవన్ మిషన్ పథకం ద్వారా వచ్చే నిధుల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో గోల్డ్ కవరింగ్, కలంకారి, ఆటోనగర్, మత్స్య సంపద ఆధారంగా పరిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్న నేపథ్యంలో 300 ఎకరాల్లో ఎంఎస్ఎమ్ఈ పార్కు నిర్మాణం, 6వేల ఎకరాల్లో ప్రధాన పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దీనికి బ్యాంకులు సహకారం అందించాలని మంత్రి కోరారు.

# ఇళ్ల స్థలాలు కోసం 24న ధర్నాను జయప్రదం చేయండి : సిపిఎం

### - కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
### - సమస్యల పరిష్కారానికై చేసిన సిపిఎం పోరుయాత్ర

**చీరాల, పెన్ పవర్, మార్చ్ 22**




ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీప్రకారం పట్టణంలో అర్హులైన పేదలకు 2 సెంట్లు రూరల్ లో 3 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.పిఎం చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్ బాబురావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పేరాలలోని సీఐటీయూ కార్యాలయంలో సిపిఎం నాయకులు ఎం వసంతరావు, ఎల్ జయరాజ్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పై సిపిఎం రాష్ట్ర వ్యాపితంగా నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చీరాల పట్టణంలో వివిధ వార్డుల్లో ఈ యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ యాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రజలు సిపిఎం పార్టీ దృష్టికి తీసుకువచ్చారన్నారు. గతంలో పాలకులు ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు స్లిప్పులు మాత్రమే ఇచ్చి పట్టాలు ఇవ్వలేదు అన్నారు. దాదాపు గా 2 దశాబ్దాలుగా ఇళ్ల స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఒకవైపు పెరిగిన ధరలు, మరోవైపు రాష్ట్రప్రభుత్వం మోపిన విద్యుత్ భారలు, వాటితోపాటు పిల్లల చదువులకు కట్టాల్సిన ఫీజుల తో కుటుంబాలకు గడవక అప్పుల పాలవుతున్నట్లు తెలిపారు అన్నారు. వీటితోపాటు పట్టణంలో డ్రైనేజీ, మురుగునీరుపారుదల సమస్యలు అనేక చోట్ల వార్డులలో ఉన్నట్లు తెలిపారు. వీటితో పాటు రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయి అన్నారు. అదే విధంగా పట్టణంలో ని దళితవాడల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, తీవ్ర సమస్యగా ఉన్న స్మశాన వాటికలు నిండిపోవడంతో ఉడ్ నగర్, శృంగార పేట,హారీస్ పేట, పేరాల,ధామాస్ పలు దళిత వాడల్లో ప్రజలు చనిపోయిన శవాలను పూడ్చుదానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని, వారికి జీవో నెంబర్ 1235 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం స్మశాన వాటికకు స్థలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల కు ముందు ఇచ్చిన హామీలు లో తల్లికి వందనం, మహాశక్తి పథకం, నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్, గ్యాస్ సబ్సిడీ లాంటి ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యల పరిష్కారం కోసామ్ ఈనెల 24వ తారీఖున చీరాల తాసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు బాధిత ప్రజలు అందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## బాపట్ల ఫార్మసీ ప్రతిభోత్సవ ముగింపు వేడుకలు






**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల మార్చి 22:**
ఫార్మసీ కాలేజీ రెండవ రోజు ప్రతిభ వేడుకలలో పలు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించారు. వివిధ ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ముగింపు వేడుకలకు శనివారం ముఖ్యఅతిథిగా వి. వీరనారాయణ సీనియర్ జనరల్ మేనేజర్( నాట్ కో ఫార్మా లిమిటెడ్ ) పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా జెనరిక్ మెడిసిన్ ఎంతో ప్రాధాన్యత ఉన్నది అని, కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ పేరుతో ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నైపుణ్యతలో ఉన్నతమైన అవకాశాలను పొందవచ్చు అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉన్నత విద్యలో బంగారు పతకాన్ని సాధించిన కళాశాల పూర్వ విద్యార్థిని జి. వసంతలక్ష్మిని మరియు బంగారు పతకాన్ని సాధించిన ఎన్.సి.సి విద్యార్థి ఎన్. శ్రీకాంత్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోపాలకృష్ణమూర్తి, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ దొడ్డపునేని వెంకయ్య చౌదరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## యువతకు కూటమి ప్రభుత్వం ఉపాధి కల్పనకు

# ప్రోత్సాహకాలను కల్పిస్తుంది

**- విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్**

**ఘనంగా మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి**

**దివ్యాంగులకు 40 స్కూటీలను అందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్**







**అద్దంకి, పెన్ పవర్, మార్చి 22**

యువతకు కోపం మంచి ప్రోత్సాహకలను అందించి వారికి ఉపాధి మార్గాలను అందించేందుకు కృషి చేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన అద్దంకిలోని పురపాలక సంఘం కార్యాలయంలో గొట్టిపాటి హనుమంతరావు 28 వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దాతలు ఎస్ ఆర్ ఆర్ , అసిస్ట్ ఇండియా ,సింటిట్ సంస్థల సహాయ సహకారాలతో సేకరించిన సుమారు 40 మూడు చక్రాల స్కూటీ లను దివ్యాంగులకు మంత్రి గొట్టిపాటి అందించారు. అనంతరం లబ్ధిదారులైన 17 మంది కి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు . దివ్యాంగులకు స్కూటీలు అందించడానికి సహకరించిన , అద్దంకి నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేసే కార్యక్రమంలో భాగమైనందుకు దాతలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. అద్దంకి అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభ పరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గతంలో కూడా సిఎస్ఆర్ నిధులను సమర్ధవంతంగా వినియోగించుకుని నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి రవికుమార్ గుర్తు చేశారు. నియోజకవర్గంలోని చాలా ప్రాంతాల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణం త్వరితగతిన జరుగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 9 కమ్యూనిటీ భవనాలు నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఏడాదికి మరో 10 కమ్యూనిటీ భవనాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దాతల సహకారంతో అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి మహిళా విద్యార్థికి ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అద్దంకి నియోజకవర్గంలో వ్యాపారులు వ్యాపారం చేసే పరిస్థితులు లేవని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యాపారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. స్థానికంగా ఉండే యువతకు ఉపాధి కల్పించేందుకు ఎవరు ముందుకు వచ్చిన వారికి మద్దతు ఇచ్చి ప్రోత్సహిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం ప్రజావేదిక నిర్వహించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలో కొంత మంది దీపం పథకం లబ్ధిదారులకు సబ్సిడీ అందడం లేదు అనే విషయాన్ని మంత్రి గొట్టిపాటి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సచివాలయం ఉద్యోగులతో చర్చించి ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సబ్సిడీ అందేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# అవినీతి దందా

**ప్రతిపనికి ఓ రేటు చొప్పున వసూలు చేస్తున్న అవినీతి జలగలు**

**ఇక్కడ డబ్బులు కడితేనే దస్త్రాలు కదిలేది -మధ్యదళారీలదే హవా**

**పెన్ పవర్ చిలకలూరిపేట రూరల్ ప్రతినిధి మార్చి 22**


చిలకలూరిపేట:ప్రజా సేవే పరమావధిగా పని చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు లంచావతారులుగా మారుతున్నారు. ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకుంటునే సులువుగా డబ్బు సం పాదించేందుకు అడ్డదారులు తొక్కుతున్నారు.కింది స్థాయి ఉద్యోగుల నుంచి పైస్థాయి అధికారుల వరకు కాసులు ఇవ్వనిదే కనికరించడంలేదు. చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. ప్రతీ పనికి డబ్బులు గుంజడం సిబ్బందికి అలవాటైపోయింది. పైసలియ్యకపోతే గంటలో కావాల్సిన పనికి రోజుల తరబడి కార్యాలయం చుట్టూతిప్పుకుంటున్నారు. కొన్ని రిజిస్ట్రేషన్లు కూడా నిలిపి వేసి ఏదో ఒక సాకులతో వేధిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిని ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి అని సమాధానం ఇస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపేందుకు ముఖ్యంగా భూముల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా ఆన్లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది.అయినా పేరుకే ఆన్లైన్,డబ్బులు గుంజటంతో ఆఫ్లైన్ అన్నట్లు తయారైందని ప్రజలు వాపోతున్నారు.

**డబ్బులు కడితేనే దస్త్రాలు కదిలేది... :** సబ్ రిజిస్ట్రారు కార్యాలయం గోడలకు సిటిజన్ చార్టు బో ర్డులు అతికించారు. అందులో పేర్కొన్న విధంగా సమయపాలన పాటిం చకపోవడంతో అవి అలంకారప్రాయంగా మారిపోయాయి. సిటిజన్ చార్టర్ లో ఒక్కో పనికి ఎంత సమయం పడుతుందనేది స్పష్టంగా పేర్కొన్నారు. అదనంగా ముడుపులు చెల్లిస్తేనే పనులు జరుగుతాయి. లేకుంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే.

**ప్రతిపనికి ఓ రేటు... :** రిజిస్ట్రేషన్లు చేయడానికి అన్ని కాగితాలు సక్రమంగా ఉన్నా అమ్యామ్యాల కోసం ఏవేవో కొర్రీలు పెట్టడం ఈ శాఖ అధికారికి వెన్నతో పెట్టిన విద్యే. మామూలు ఇవ్వనిదే ఏ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ వరకు వెళ్లపోగా, భూమి రిజిస్ట్రేషన్ చేస్తే ఓ రేటు, ఇండ్ల రిజిస్ట్రేషన్ చేస్తే మరో రేటును మామూళ్లుగా వసూలు చేస్తూన్నారు. భూములు, ఇతర ఆస్తులకు సంబంధించిన దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు మార్కెట్ వాల్యుపైన సేల్ డీడ్ అయితే స్టాంపు డ్యూటీ 4 శాతం, ట్రాన్స్ఫర్ డ్యూటీ సుంకం 1.5 శాతం, రిజిస్ట్రేషన్ చార్జీలు 0.5 చొప్పున మొత్తం 6 శాతం చార్జీలు చెల్లించాలి. అదే గిఫ్ట్ డీడ్ అయితే స్టాంపు డ్యూటీ 1 శాతం, ట్రాన్స్ఫర్ డ్యూటీ 0.5 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజు 0.5 చొప్పున కనీసం రూ. 1000, గరిష్టంగా రూ. 10 వేలు చెల్లించాలి. పై చార్జీలు ఆన్లైన్లో చెల్లించాల్సి ఉండగా ఒక్కో డాక్యుమెంట్పై రూ.1000 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు తెలి సింది. నిబంధనల మేరకు లొసుగులు ఉన్న పక్షంలో కనీసం రూ. 5 వేల నుంచి గరిష్టంగా రూ. 25 వేల వరకు వసూలు చేస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు.

**మధ్యదళారీలదే హవా..**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులు హల్చల్ చేస్తున్నారు. అధికారుల క్యాబిన్లలో కూర్చుంటూ రేట్లు ఫిక్స్ చేస్తుండటం గమనార్హం. కార్యాలయంలో అధికారులకన్నా.. రైటర్ల హడావుడే ఎక్కువగా కనిపిస్తుండటం విశేషం. రిజిస్టేషన్ కార్యాలయం సమీపంలో అనధికారికంగా ఆఫీసులను





ఏర్పాటు చేసుకున్న కొంతమంది రైటర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. కొనుగోలు, అమ్మకందారుల డాక్యుమెంట్లను రెడీ చేయాల్సిన రైటర్లు సబ్ రిజిస్ట్రార్ సిబ్బందికి అదనపు ఆదాయ వనరుగా మారారు. అక్రమాలు బయట పడకుండా, సిబ్బంది తప్పులు ఎవరికీ కనపడకుండా చూడడంలో వీరే అధికారులకు అన్ని విధాలుగా రక్షణగా ఉంటున్నట్లు సమాచారం. వారిని కాదని నేరుగా కార్యాలయంలో అధికారులను సంప్రదించినా పనులు కావని, ఫైళ్లు కదలవని కొంతమంది అనుభవపూర్వకంగా చెబుతుండటం గమనార్హం. ఇదిలా ఉంటే సబ్ రిజిస్ట్రార్కు అత్యంత సన్నిహితంగా మెలిగే ఓ వ్యక్తి కార్యాలయంలో హల్ చల్ చేస్తుంటాడు. ఇతని ద్వారా వెళ్లే ఏ ఫైల్ ఆగిన దాఖలాలు లేవని చెబుతున్నారు. ఇందువల్ల ఇతను కార్యాలయంలో కీలకంగా మారాడు. మరోవిశేషమేమిటంటే ఇతని రేటు కూడా సపరేట్ అని అందుకే అవక,తవకలు ఉన్న డాక్యుమెంట్లు, ఎక్కవగా రియల్ ఎస్టేట్ వ్యాపారులవి ఇతని నుంచే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి వెళుతుంటాయి. ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అవినీతి భాగోతంపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించాలని బాధితులు కోరుతున్నారు.


## మంచినీటిచెరువులనుపరిశీలించిన

## మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**పెన్ పవర్ చిలకలూరిపేట రూరల్ ప్రతినిధి మార్చి 22 :-**

చిలకలూరిపేట : మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు,మంచినీటి చెరువులకు సాగర్ నుండి వచ్చే నీటిని డైరెక్టు గా మోటార్ల ద్వారా చెరువులను నింపుకునే విధంగా 100 హెచ్ పీ మోటార్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అక్కడ జరుగుతున్న పనులు పర్యవేక్షిస్తున్న ఏ ఈ చల్ల శ్రీనివాసరావు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు,అనంతరం రెండు మంచినీటి చెరువులలో ఉన్న నీటి నిల్వలను పరిశీలించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా కోసం సాగర్ నుండి వచ్చే జలాలు చెరువులను నింపడం కోసం పెద్ద ఎత్తున మున్సిపల్ నిధులు వెచ్చించటం జరుగుతుంది అయిన కానీ చెరువులు పూర్తి స్థాయి లో నింపేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పద్దతులకు స్వస్తి పలికేలా



ప్రజా ధనం వృధా కాకుండా మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచనల మేరకు చెరువులకు నీరు నింపేందుకు కిర్లాస్కర్ 100హెచ్ పి మోటార్ల నుశాశ్వతం గా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాధా... రాం...రాం..

**విజయవాడ, మార్చి 22, పెన్ పవర్:**
వంగవీటి రాధా.. ఈ పేరు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా ఫేమస్. అందుకు కారణం ఆయన తండ్రి రంగా. కాపుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన రంగా.. దారుణ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన రాధా.. ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత ఏ పదవీ రాలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రాజకీయ రాజధాని విజయవాడ. అలాంటి బెజవాడలో రాజకీయంగా చక్రం తిప్పింది వంగవీటి కుటుంబం. వంగవీటి రాధా (రంగా సొదరుడు) హత్య తర్వాత విజయవాడ రాజకీయం పూర్తిగా మారిపోయింది. రంగా ప్రవేశంతో వేడెక్కింది. 1985లో రంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో.. రంగా జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రంగా జైల్లో ఉండగానే.. 1988 జులై 10న జరిగిన కాపునాడు సభలో ఆయనను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత జైలు నుంచి విడుదలైన రంగా.. జనచైతన్య యాత్ర చేసి ఎన్.టి.రామారావు ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. పోలీసులు ఆధిపత్యం చెలాయిస్తున్నారని పోరాడారు. పేదల కోసం, బలహీన వర్గాల కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. విజయవాడలోని గిరిపురంలోని పేదల ఇళ్ల పట్టాల కోసం ఆయన నిరాహార దీక్ష చేశారు. కాపు సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నించారు.1988 డిసెంబర్ 26న పేదల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న రంగాను.. ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. ఆయన హత్య తర్వాత కోస్తాంధ్రలో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. కేసులు, అరెస్టులు, గొడవలు, ధర్నాలు జరిగాయి. చాలా రోజుల తర్వాత రంగా కుమారుడు రాధా రాజకీయ రంగప్రవేశం చేశారు. 2004లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు2009లో విజయం దక్కలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు జగన్ సారథ్యంలోని వైసీపీలో చేరారు వంగవీటి రాధా. 2014లోనూ అదృష్టం వరించలేదు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పుడు ఎక్కడా పోటీ చేయలేదు. పార్టీ అధికారంలోకి వస్తే.. ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ.. టీడీపీ అధికారంలోకి రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదు. 2019 నుంచి 2024 వరకూ ఆయన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎక్కడా పోటీ చేయలేదు. కానీ.. పార్టీకోసం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. ముఖ్యంగా కాపులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాధా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఇక రాధాకు పదవీ ఖాయం అని ఆయన అనుచరులు అనుకున్నారు. మొదటి నామినేటెడ్ పోస్టు వస్తుందని ఆశించారు. రాలేదు.ఆ తర్వాత రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరిగింది. అదీ కుదరలేదు. ఇక ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాధాకు ఎమ్మెల్యే కోటాలో





అవకాశం వస్తుందని ఊహించారు. అదీ జరగలేదు. దీంతో ఆయన అనుచరులు.. తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే టాక్ ఉంది. ఇన్నాళ్లుగా ఏ పదవి లేదని.. ఇప్పుడు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఇవ్వడం లేదని రాధా అనుచరులు ప్రశ్నిస్తున్నారు. అటు రాధా కూడా ఆయనకు కనీస గౌరవం దక్కలేదని, తన సేవలను గుర్తించలేదని తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఏ పార్టీలోకి వెళ్లినా ఇదే పరిస్థితి ఉంటుందని భావించిన రాధా.. రాజకీయాలకు పూర్తిగా గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య రంగా, రాధా మిత్రమండలి సమావేశంలో కూడా తీవ్ర నైరాశ్యంతో మాట్లాడినట్టు సోషల్ మీడియాలో పోస్టులు వచ్చాయి. దీంతో ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.. 'రాధా రాజకీయాలకు ఎందుకు గుడ్ బై చెప్తారు.. అలాంటిది ఏం లేదు. ఆయన చాలా కంఫర్ట్‌గా ఉన్నారు. రాధాకు ఎప్పుడు ఏ పదవి ఇవ్వాలో పార్టీ నిర్ణయిస్తుంది. అప్పటివరకు ఓపికగా ఉంటాం. కొందరు కావాలని తప్పుడు చేస్తున్నారు. రాధా రాజకీయాల్లోనే ఉంటారు. ఆ మధ్య కాస్త అనారోగ్య సమస్యల వల్ల యాక్టివ్‌గా లేరంతే' అని రాధా మిత్రుడు చెప్పారు.

# విశాఖపట్టణం కోసం మాస్టర్ ప్లాన్

**విశాఖపట్టణం, మార్చి 22, పెన్ పవర్:**
విశాఖపట్నం.. వేగంగా అభివృద్ధి చెందే నగరం. అందుకే ప్రభుత్వం వైజాగ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. తాజాగా మంత్రి నారాయణ విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్టు స్పష్టం చేశారు.నాలుగు నెలల్లో విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని.. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై సచివాలయంలో ఆయన అధికారులు, విశాఖపట్నం ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

'మే నెలాఖరులోగా విశాఖపట్నం మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించాం. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించాం. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించాం. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయి. విశాఖలో 600కు పైగా టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించాం. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తాం. వైసీపీ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగింది' మంత్రి నారాయణ ఆరోపించారు.

6 ముఖ్యమైన అంశాలు..

1.విశాఖపట్నం అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ కొత్త విజన్‌ను రూపొందించింది.

2.విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి కొత్త




మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నారు.

3.విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల అసెంబ్లీలో రోడ్ల అభివృద్ధి గురించి ప్రశ్నలు వేశారు.

4.విశాఖపట్నం మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయని, 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. 5.విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) రూపొందించి, అమలు చేస్తున్న మాస్టర్ ప్లాన్-2041పై కొత్త ప్రభుత్వం దృష్టిసారించింది.

6.విశాఖపట్నం, భీమునిపట్నం, భోగాపురం, విజయనగరం, అనకాపల్లి, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాలు కొనుగోలు చేసిన వైసీపీ నేతలు వాటికి భవిష్యత్తులో మేలు జరిగేలా మాస్టర్ ప్లాన్‌ను మార్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

విశాఖ అభివృద్ధికి ఏం చేయాలి..

మెరుగైన రహదారులు, వంతెనలు, ప్రజా రవాణా వ్యవస్థను నిర్మించాలి. నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచాలి. విమానాశ్రయం, ఓడరేవులను విస్తరించాలి. ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలి. విశాఖపట్నాన్ని ఒక ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలి.

ప్రోత్సాహం ఇవ్వాలి..

విశాఖపట్నం సహజ అందాలను, చారిత్రక ప్రదేశాలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. పర్యాటకుల కోసం మెరుగైన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలి. కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలి. చెట్లు నాటడం, పచ్చదనాన్ని పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. అప్పుడు విశాఖ తొందరగా అభివృద్ధి చెందుతుందని నిపుణులు చెబుతున్నారు.

# చెరువుల తవ్వకాలకు బ్రేక్...

**కాకినాడ, మార్చి 22, పెన్ పవర్:**
ఒకప్పుడు ఆహ్లాదకరమైన సువిశాల సాగర తీరం ఉండేది. సునామీ, తుపాన్ల వంటి విపత్తుల నుంచి కాపాడేలా ఇసుక తెన్నెలు పుష్కలంగా కనపడేవి. కానీ ఇప్పుడు కనుచూపు మేరలో చెరువులే కనిపిస్తున్నాయి. తీరం వెంబడి పచ్చని గోడలా సరుగుడు తోటలతో గ్రీన్ బెల్ట్ ఉండేది. కానీ ఇప్పుడు మొత్తం ఆక్వా కాలుష్యంతో నిండిపోయింది. ఏకంగా సముద్రానికి ఆనుకుని మరీ చెరువులు తవ్వేయడం ఆందోళనకరంగా మారింది. ఈ అక్రమ కార్యకలాపాల వల్లనే సముద్రకోతకు గురి అవుతోంది. సీఆర్‌జడ్ పరిధి నానాటికీ ముందుకు చొచ్చుకు వచ్చే పరిస్థితి ఉత్పన్నమైంది. విచిత్రమేంటంటే సీఆర్‌జడ్ పరిధిలోకి వచ్చే ఈ ఆక్వా చెరువులకు ఎటువంటి అనుమతులు లేవు. అయినా ప్రభుత్వం అందించే సబ్సిడీ విద్యుత్తు సరఫరా పుష్కలంగా లభిస్తోంది. ఆక్వా చెరువుల దందాపై కొందరు జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో గ్రీన్ ట్రైబ్యునల్ సభ్యులు అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండల పరిధిలోని అంతర్వేదిలో పర్యటించారు. స్వయంగా అక్కడ జరిగే అక్రమాలను సభ్యులు పరిశీలించారు. తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తీరం వెంబడి అక్రమంగా తవ్వేసిన ఆక్వా చెరువులను ధ్వంసం చేసి పూడ్చాలని ఆదేశించారు. లేకుంటే స్థానిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందించిన జిల్లా యంత్రాంగం ఆదిశగా చర్యలకు ఉపక్రమించింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అంతర్వేది నుంచి తుని మండలం అద్దరిపేట వరకు సముద్ర తీరం విస్తరించి ఉంది. ఇందులో అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా విస్తరించి ఉన్న సముద్రతీరం వెంబడి విచ్చలవిడిగా చెరువులు తవ్వకాలు చేసి ఆక్వాసాగు చేస్తున్నారు. ప్రధానంగా అంతర్వేది గ్రామ పరిధిలో తీరప్రాంతం మొత్తం ఆక్వాసాగుగా మారిపోయింది. ఈ చర్యల వల్ల భారీగా తీరం కోతకు గురవుతోంది. ఈ అక్రమ ఆక్వా చెరువులపై జిల్లా అధికారులకు ఎన్నోసార్లు ప్రజలు ఫిర్యాదు చేశారు. చెరువులు ధ్వంసం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయోజనం లేకపోవడంతో రాజోలు ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐ యనుమల రాజా గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ట్రైబ్యునల్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్

బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. అంతర్వేది సముద్ర తీరం మొత్తం ఆక్వాపరం కావడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇప్పుడు తాజాగా జిల్లా కలెక్టరు, ఎస్పీలకు ఆక్వాచెరువులను ధ్వంసం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. అయితే కొందరు దీనిని అడ్డుకోవడంతో అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో చెరువుల ధ్వంసం చేస్తున్నారు. అంతర్వేది సముద్రతీర ప్రాంతంలోనే కాకుండా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల పరిధిలోని తీరం వెంబడి ఉన్న ఆక్వాచెరువులు ధ్వసం చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. కోనసీమవ్యాప్తంగా సఖినేటిపల్లితోపాటు మలికిపురం, మామిడికుదురు, అల్లవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు మండలాల పరిధిలో తీరానికి ఆనుకుని ఉన్న అక్రమ ఆక్వాచెరువులు ధ్వంసం చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు..

# టీడీపీ గూటికి రాపాక



**విజయవాడ, మార్చి 22, పెన్ పవర్:** జనసేన పార్టీ తొలి ఎమ్మెల్యేగా నెగ్గి తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా గుర్తింపు పొందిన రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ప్రస్తుతం దారెటు..? ఆయన ఏ పార్టీ వైపు చూస్తున్నారు. ఇప్పుడు కోనసీమలో ఇదే చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఆయన కదలికలు గమనిస్తున్న పలువురు ఆయన టీడీపీ నాయకులతో టచ్‌లో ఉన్నారననే టాక్ ఆసక్తిగా మారింది. రాజోలు నియోజకవర్గంలో టీడీపీకి సరైన నాయకుడు లేకపోవడం ఈ ప్రచారనికి మరో కారణంగా కనిపిస్తోంది. రాజోలులో వ్యక్తిగత ఓటు బ్యాంకు కలిగిన నాయకునిగా గుర్తింపు ఉన్న రాపాక వరప్రసాదరావుకు ఇప్పుడు ఇదే అంశం కలిసొచ్చే అవకాశాలున్నాయని పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతోంది. రాజోలు నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న గొల్లపల్లి సూర్యారావు మొన్నటి సాధారణ ఎన్నికలకు ముందు టీడీపీకి షాకు ఇచ్చి వైసీపీలో చేరి టిక్కెట్టు దక్కించుకున్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన పార్టీకి ఏకైన ఎమ్మెల్యేగా గెలుపొందిన రాపాక జనసేనకు షాక్ ఇచ్చి వైసీపీలో గూటికి చేరారు. 2024లో వైసీపీ టికెట్టు తనదే అనుకున్న సమయంలో ఎన్నికలకు ముందు వైసీపీలో చేరిన గొల్లపల్లికి అసెంబ్లీ టికెట్టు ఇచ్చి రాపాకకు వైసీపీ షాక్ ఇచ్చింది. అయితే అమలాపురం ఎంపీ టికెట్టు ఇచ్చినా అయిష్టతతోనే ఆయన పోటీలో ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. ఎన్నికల అనంతరం ఆయన జగన్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ వైసీపీకు గుడ్‌బై చెప్పారు. గొల్లపల్లి వైసీపీకి వెళ్లిపోవడంతో అప్పటి నుంచి రాజోలులో టీడీపీకి నాయకుడు లేడు. ఇప్పుడు రాపాక చూపులు టీడీపీ వైపు పడటం వెనుక కారణమిదే అంటున్నారు. రాజోలులో టీడీపీకి ఇంచార్జ్ లేకపోవడం రాపాకకు కలిసొచ్చే అంశమని, రాపాక రాకకు మార్గం సుగమం అవుతుందంటున్నారు. మొన్నటి సాధరణ ఎన్నికల తరువాత వైసీపీకి గుడ్‌బై చెప్పిన రాపాక వరప్రసాదరావు టీడీపీ కీలక నేతలతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు తదితరులను కలిసినట్లు టాక్. ప్రస్తుతం రాపాక ఎటూ వెళ్లక సైలెంట్‌గా ఉన్నా కూడా ఆయన మాత్రం టీడీపీలోకి చేరేందుకు అన్ని ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారని మాత్రం స్థానికంగా తీవ్రంగా చర్చజరుగుతోంది.. టీడీపీలోకి రాపాక రాకను జనసేన ఓకే చెబుతుందా లేకుంటే వ్యతిరేకిస్తుందా అనేది మాత్రం క్లారిటీ లేదు. గెలిచిన వ్యక్తికి సరైన ప్రాధాన్యత ఇస్తే వెళ్లిపోవడంతో ఆయనపై జనసేన చాలా కోపంతో ఉంది. ఇప్పుడు అలాంటి వ్యక్తిని టీడీపీలోకి చేరనిస్తారా అనేది తేలాల్సిన అంశం. కూటమి పార్టీల్లో నాయకుల చేరికలు పరస్పర అంగీకారంతోనే సాగుతున్నాయనే టాక్ ఒకటి ఉంది. అందుకే చాలా మంది వైసీపీ నేతలు వివిధ పార్టీల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నప్పటి మిత్ర పక్షాల నుంచి గ్రీన్ సిగ్నల్ లేకపోవడం ఒక కారణ. ఆయా నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితులు రెండో కారణంగా కనిపిస్తోంది. ఇప్పుడు రాపాక విషయంలో ఏం జరుగుతుందో చూడాలి


# ఆపరేష్ గరుడ...

**కడప మార్చి 22, పెన్ పవర్:** ఏపీలో మెడికల్ షాపులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై దాడులు జరుగుతున్నాయి. మెడికల్ షాపులతో పాటు ఏజెన్సీలపైనా దాడులు కొనసాగిస్తున్నారు. ఈగల్ టీమ్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, లోకల్ పోలీసులతో పాటు డ్రగ్ కంట్రోల్ బృందాలు సంయుక్తంగా సోదాలు చేపడుతున్నారు. దాదాపు 100 బృందాలు ఏపీ వ్యాప్తంగా తనిఖీలు, దాడులు చేస్తున్నాయి. విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, శ్రీసత్యసాయి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి.ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, కడప, ఒంగోలు, విజయవాడల్లో విజిలెన్స్, ఈగల్, డ్రగ్ అధికారులు సోదాలు నిర్వహించారు. దాదాపు 100కు పైగా బృందాలతో మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డ్రగ్స్‌కు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా.. 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఆపరేషన్ గరుడ అనేది ఆంధ్రప్రదేశ్ లోని వివిధ నేరాలను అరికట్టడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం. ఇది ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి పెడుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ వాడకం, అమ్మకం పెరగడం వల్ల యువత చెడిపోతున్నారు. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "ఆపరేషన్ గరుడ" పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ సరఫరాను అరికట్టడానికి, డ్రగ్స్ వాడేవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ షాపులలో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం, ఇతర డ్రగ్స్ అమ్మడం వంటి వాటిపై దాడులు చేసి, తనిఖీలు చేస్తున్నారు.వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం నేరం. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940 ప్రకారం.. కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం చట్టవిరుద్ధం. ఇలాంటి మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే.. అమ్మిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో, మందులు కొన్న వ్యక్తిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ఈ చట్టం కింద, కొన్ని రకాల మందులు మాత్రమే ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడానికి అనుమతి ఉంది. వీటిని ఓవర్ ది కౌంటర్ మందులు అంటారు. ఈ మందులు సాధారణంగా జ్వరం, తలనొప్పి, జలుబు వంటి చిన్న ఆరోగ్య సమస్యలకు ఉపయోగిస్తారు. అయితే, కొన్ని రకాల మందులు మాత్రం తప్పనిసరిగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ తోనే కొనాలి. వీటిలో యాంటీబయాటిక్స్, యాంటీవైరల్స్, యాంటీఫంగల్స్, యాంటీడిప్రెసెంట్స్, యాంటీసైకోటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్టిరాయిడ్స్, హార్మోన్ థెరపీ మందులు మొదలైనవి ఉన్నాయి.

# కర్ణాటకలో లైంగిక విద్య...
## వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు..

**బెంగళూరు, మార్చి 22, పెన్ పవర్:** పాఠశాల స్థాయి విద్యకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు లైంగిక విద్యను ప్రవేశపెట్టనుంది. కౌమారదశలో ఉన్న విద్యార్థులకు శారీరక భావోద్వేగ ,హార్మోన్ల మార్పులు గురించి కనీస పరిజ్ఞానం ఉండాల్సిన అవసరముందని ప్రభుత్వం స్పష్టంచేసింది. దీంతో పాఠశాలల్లో లైంగిక విద్యను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రంగా కర్ణాటక రాష్ట్రం నిలిచింది. వీటితోపాటు సైబర్ పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించింది.పాఠశాల విద్యలో 8వ తరగతి నుంచి 12వ తరగతుల విద్యార్థులకు లైంగిక విద్యను వచ్చే విద్యాసంవత్సరం నుంచి బోధించనున్నట్లు కర్ణాటక విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. విద్యార్థుల్లో కౌమార దశలో చోటుచేసుకునే శారీరక, భావోద్వేగ, హార్మోన్ల మార్పుల గురించి అవసరమైన జ్ఞానాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వైద్య నిపుణుల ద్వారా వారానికి రెండుసార్లు లైంగిక విద్య తరగతులు నిర్వహించనున్నాట్లు మంత్రి చెప్పారు. ఏడాదికి రెండుసార్లు విద్యార్థులు ఆరోగ్యం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది విద్యార్థులకు పరిశుభ్రత, అంటు వ్యాధులు, డ్రగ్స్ వినియోగం, ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తారని చెప్పారు. లైంగిక విద్యతో పాటు.. డిజిటల్ ఎడిక్షన్, ప్రీమెచ్యూర్ సెక్సువల్ యాక్టివిటీ, టీనేజ్ ప్రెగ్నెన్సీ వంటి సమస్యలపై ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు నైతిక విద్య సబ్జెక్టును తప్పనిసరి చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వారానికి రెండుసార్లు సెషన్‌లు నిర్వహించే అవకాశం ఉంది. ఈ పాఠ్యాంశాలు సమగ్రత, నిజాయితీ,సహనం వంటి విలువలను విద్యార్థుల్లో అలవర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు

# హమ్మయ్య వర్షం తగ్గింది.. కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌కు లైన్ క్లియర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ కు ప్రారంభ మ్యాచ్ కు ముందు అభిమానులకు ఒకటే టెన్షన్. వర్షం కారణంగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్ రద్దవుతుందేమోనని భయపడ్డారు. నేడు (మార్చి 22) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరగబోతున్న ఈ మ్యాచ్ కు ప్రస్తుతం ఎలాంటి వర్షం లేదు. రెండు మూడు గంటలుగా ఇక్కడ వర్షం పడలేదు. మబ్బులు కూడా లేకపోగా.. పిచ్ పై కప్పి ఉంచిన కవర్స్ కూడా తీసేసారు. దీంతో ఓపెనింగ్ సెర్మనీతో పాటు మ్యాచ్ జరగడం ఖాయంగా కనిపిస్తుంది. సీజన్ లో ఇదే తొలి మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ రద్దు వర్షం కారణంగా రద్దు కాకూడదని క్రికెట్ ప్రేమికులు భావిస్తున్నారు.

ఈడెన్ గార్డెన్స్ దగ్గర శనివారం ఉదయం కూడా నల్లటి మేఘాలు దట్టంగా కమ్ముకుని, చిరు జల్లులు కురవడంతో ఐపీఎల్ అభిమానులు మ్యాచ్ జరుగుతుందో, లేదో అని టెన్షన్ పడ్డారు. అంతకముందు రెండు రోజులు కోల్ కతా లో భారీ వర్షాలు కురవడంతో ఈ మ్యాచ్ జరగడంపై అనుమానాలు నెలకొన్నాయి. కానీ.. శనివారం (మార్చి 22) మధ్యాహ్నం 12 తర్వాత వాతావరణం పూర్తిగా మారిపోయింది. వాన కళ పోయి ఎండ రావడంతో కేకేఆర్, ఆర్సీబీ ఫ్యాన్స్ ఖుష్ అయ్యారు. ఇప్పటికీ ఎలాంటి వర్ష సూచనలు లేకపోవడంతో మ్యాచ్ కు వరుణుడు గండం లేనట్టు తెలుస్తుంది.

ప్రతి సీజన్ కు మాదిరి మ్యాచ్ కు ముందు గ్రాండ్ గా ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది. కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ ఓపెనింగ్ సెర్మనీ వేడుకలకు సిద్ధమైంది. షారూఖ్ తో ఇండియా టాప్ సింగర్లు శ్రేయా ఘోషల్, కరణ్ ఔజ్లా తమ పాటలతో ఫ్యాన్స్ ను ఉర్రుతలూగించనున్నారు. బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ తన డ్యాన్స్ తో అభిమానులకి కిక్ ఇవ్వనుంది. సాయంత్రం 6 గంటల నుంచి వేడులకు ప్రారంభమవుతాయి. 7 గంటలకు టాస్.. 7:30 నిమిషాలకు మ్యాచ్ జరుగుతుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్,జియో హాట్ స్టార్ లో ఈ మ్యాచ్ లైవ్ చూడొచ్చు. సొంత గడ్డ కావడంతో ఈ మ్యాచ్ లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫేవరేట్స్ గా బరిలోకి దిగుతుంది.

# ఓపెనర్లుగా కోహ్లీ, సాల్ట్.. మిస్టరీ స్పిన్నర్లతో కేకేఆర్.. ఇరు జట్ల ప్లేయింగ్ 11 ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో తలపడబోతుంది. శనివారం (మార్చి 22) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా రెండు జట్లు సమరానికి సిద్ధమవుతున్నాయి. కేకేఆర్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కావడం.. ఆర్సీబీకి బ్రాండ్ ఇమేజ్ ఉండడంతో ఈ మ్యాచ్ కు భారీ హైప్ నెలకొంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్,జియో హాట్ స్టార్ లో ఈ మ్యాచ్ లైవ్ చూడొచ్చు. సొంత గడ్డ కావడంతో ఈ మ్యాచ్ లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫేవరేట్స్ గా బరిలోకి దిగుతుంది. 7 గంటలకు టాస్.. 7:30 నిమిషాలకు మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్ కు ముందు ఇరు జట్ల ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం.

**ఓపెనర్లుగా కోహ్లీ, సాల్ట్:**

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తమ తొలి మ్యాచ్ లో ఎలాంటి ప్లేయింగ్ 11 తో బరిలోకి దిగబోతుందో ఆసక్తికరంగా మారింది. ఓపెనర్లుగా కోహ్లీ, ఇంగ్లాండ్ విధ్వంసకర వీరుడు సాల్ట్ దిగడం ఖాయమైపోయింది. మూడో స్థానంలో కెప్టెన్ పటిదార్ బ్యాటింగ్ కు వస్తాడు. జితేష్ శర్మ, లివింగ్ స్టోన్,టిమ్ డేవిడ్ మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ భారాన్ని మోయనున్నారు. క్రునాల్ పాండ్య ఆల్ రౌండర్ గా బరిలోకి దిగుతాడు. ఫాస్ట్ బౌలర్లుగా భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్‌వుడ్, యష్ దయాల్ తుది జట్టులో ఉండడం ఖాయం. ఏకైక స్పిన్నర్ గా సుయాష్ శర్మ ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. ఇంపాక్ట్ ప్లేయర్ గా దేవ్‌దత్ పడిక్కల్ బరిలోకి దిగొచ్చు.

**మిస్టరీ స్పిన్నర్లతో బలంగా కోల్‌కతా:**

సొంతగడ్డపై మ్యాచ్ జరుగుతుండడంతో ఈ మ్యాచ్ లో కేకేఆర్ గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఓపెనర్లుగా డికాక్ తో పాటు సునీల్ నరైన్ ఓపెనింగ్ చేయనున్నారు. మూడో స్థానంలో కెప్టెన్ అజింక్య రహానే బ్యాటింగ్ కు వస్తాడు. రూ. 23 కోట్ల వీరుడు వెంకటేష్ అయ్యర్ నాలుగో స్థానంలో వచ్చే అవకాశాలు ఉన్నాయి. రింకూ సింగ్, రస్సెల్, రమణ్ దీప్ సింగ్ మిడిల్ ఆర్డర్ లో వస్తారు. ఫాస్ట్ బౌలర్లుగా స్పెన్సర్ జాన్సన్, నోర్జ్ లలో ఒకరికి ఛాన్స్ దక్కనుంది. వైభవ్ అరోరా, హర్షిత్ రాణా మరో ఇద్దరు భారత పేసర్లతో కేకేఆర్ పటిష్టంగా కనిపిస్తుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్ గా వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగనున్నాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా యువ ప్లేయర్ అంగ్రిష్ రఘువంశీకి ఛాన్స్ దక్కొచ్చు.

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తుది జట్టు (అంచనా) :**

ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పాటిదార్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్‌వుడ్, యష్ దయాల్, సుయాష్ శర్మ/రశిఖ్ దార్ సలాం

**కోల్‌కతా నైట్ రైడర్స్ తుది జట్టు (అంచనా):**

సునీల్ నరైన్, క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), అజింక్య రహానే (కెప్టెన్), వెంకటేష్ అయ్యర్, అంగ్రిష్ రఘువంశీ, రింకు సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి

# ఆదివారం ( మార్చి 23 ) ఉప్పల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్.. భారీగా బ్లాక్ టికెట్లు స్వాధీనం




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ వచ్చేసింది.. ఐపీఎల్ సీజన్ 18 ( మార్చి 22 ) ప్రారంభం కానుంది. కోల్కతా నైట్ రైడర్స్ ( , రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ( మధ్య జరిగే మ్యాచ్ తో ఈ సీజన్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా.. ఆదివారం ( మార్చి 23 ) హైదరాబాద్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ , రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఉప్పల్ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ కోసం బ్లాక్ అమ్ముతున్నారు కేటుగాళ్లు. ఉప్పల్ మెట్రో స్టేషన్ దగ్గర బ్లాక్ టికెట్లు అమ్ముతున్న భరద్వాజ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు ఎస్ఓటీ పోలీసులు. భరద్వాజ్ దగ్గర ఐపీఎల్ బ్లాక్ టికెట్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఓటీ.. ఉప్పల్ పోలీసులకు అప్పగించారు.కాగా.. నేడు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగే తొలి మ్యాచ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సాయంత్రం 6 గంటలకు ఓపెనింగ్ సెర్మనీ ఘనంగా జరగనుంది.

చెరో ఐదుసార్లు చాంపియన్లుగా నిలిచిన చెన్నై, ముంబైతో పాటు ఇతర జట్లు కూడా ఈసారి తమ సత్తా చూపేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాయి. ఓవరాల్‌గా 10 జట్లు.. 65 రోజులు.. 74 మ్యాచ్‌లతో.. 13 నగరాలకు మినీ క్రికెట్ పండగ రాగా.. ప్రపంచ వ్యాప్తంగా ఉండే క్రికెట్ ఫ్యాన్స్‌ను కనువిందు చేసేందుకు స్వదేశీ,విదేశీ స్టార్లు కూడా రెడీ అయ్యారు.



నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది



# నిధి అగర్వాల్ పై హీరోలిద్దరు బరువైన బాధ్యత!

నిధి అగర్వాల్ చెప్పుకోవడానికి రెండు పెద్ద చిత్రాలు చేతిలో ఉన్న సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ తో కలిసి %-%హరిహర వీరమల్లు%-% అనే పీరియాడిక్ చిత్రంలో నటిస్తోంది. ఇందులో అమ్మడు బలమైన పాత్రే పోషిస్తుంది. ఈ సినిమా రిలీజ్ దాదాపు ఖాయమైనట్లే. మే 9న సినిమా రిలీజ్ అయ్యే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ పలుమార్లు వాయిదా పడిన నేపథ్యంలో? మే 9 మాత్రం పక్కాగా వచ్చేస్తుందని అంతా నమ్ముతున్నారు.

ఈ నేపథ్యంలో ఈ సినిమాకి సంబంధించిన ప్రచారం బాధ్యతలు నిధి అగర్వాల్ ఒంటి చేత్తో ఎత్తుకో వాల్సిందే. ఎందుకంటే పవన్ కళ్యాణ్ సినిమా ప్రచార కార్యక్రమాల్లో ఎలాగూ పాల్గొనరు. ఆయన కేవలం రిలీజ్ కి ముందు నిర్వహించే ప్రీ రిలీజ్ ఈవెంట్ కి మాత్రమే వస్తారు. పైగా ఇప్పుడు ఆయన ఉన్న బిజీ షెడ్యూల్ లో ఆ రోజు అయినా వస్తారా? రారా? అన్నది పెద్ద సందేహం. కాబట్టి ఆయన బాధ్యతలు కూడా నిధి అగర్వాల్ నెత్తిన వేసుకుని ప్రచారం చేయాల్సిందే. ఈ విషయంలో నిధి అగర్వాల్ నిర్మాతలకు సహకరిస్తుంది. కానీ నిధి అగర్వాల్ పక్కనే పవన్ కళ్యాణ్ కూడా ఉంటే? అది ఆమెకు కలిసొస్తుంది. ఆయన కూడా నిధి అగర్వాల్ గురుంచి మైక్ పట్టుకుని రెండు ముక్కలు మాట్లాడితే? అభిమానుల్లోకి వెళు ంది. ఆదరణ పెరుగుతుంది. సంయుక్తా మీనన్ సహా కొంత మంది భామల విషయం లో పవన్ ఇలాంటి సహకారం గతంలో అందించిన సంగతి తెలిసిందే. మరి ఆ అదృష్టం నిధికి ఉందో? లేదో? మరోవైపు అమ్మడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో కలిసి రాజాసాబ్ లోనూ నటిస్తోంది. ఈ సినిమా కూడా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ అది జరగలేదు. ఇంకా సెట్స్ లోనే ఉంది. రిలీజ్ పై ఇంకా క్లారిటీ రాలేదు. ఈ సినిమా గురించి మాట్లాడే వేదిక దొరికనప్పుడల్లా? తనని తాను ఎలా ప్రమెట్ చేసుకోవాలో చూసుకుంటుంది. కానీ రాజాసాబ్ ప్రచార పరంగా ప్రభాస్ ఎక్కువగా భాగమయ్యే అవకాశం తక్కువగానే ఉందంటున్నారు. ప్రీరిలీజ్ కి తప్ప మిగతా కార్యక్రమాల్లో ఆయనా భాగం కాలేరు.



ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com